విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463


# తీన్మార్

నేటి వాస్తవాలు ... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

For e-Paper (Scan Now)
https://www.teenmaarepaper.com/

ములుగు | సంపుటి : 02 | సంచిక : 109 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 22 జూన్ 2023 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.




**కరీంనగర్ సిగలో మరో మణిహారం**
కేబుల్ బ్రిడ్జి ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్
2లో



**హైదరాబాదులో ఘోరం**
ఇద్దరు ట్రాన్స్ జెండర్ల దారుణ హత్య
2లో



**నువ్వు మగాడివైతే టీడీపీలో ఉండి గెలువు**
గంగులకు పొన్నం సవాల్
2లో

## గద్దర్ కొత్త పార్టీ..
## అయోమయంలో అధికార పార్టీ



**హైదరాబాద్, జూన్ 21 (తీన్మార్ న్యూస్):** గద్దర్ తెలంగాణ లో కొత్త పార్టీ పెట్టబోతున్నారా.. ప్రస్తుతం రాజకీయాల్లో ఇదే చర్చ కొనసాగుతుంది. గత కొద్దీ రోజులుగా గద్దర్ ఏ పార్టీ లో చేరుతారనే చర్చ కొనసాగుతుండగా.. గద్దర్ మాత్రం ఓ పార్టీ లోకి వెళ్లడం కంటే తానే కొత్త పార్టీ పెట్టాలని డిసైడ్ అయినట్లు తెలుస్తుంది. ఈ పార్టీకి గద్దర్ అధ్యక్షుడిగా, నరేష్ కార్యదర్శిగా, గద్దర్ సతీమణి నాగలక్ష్మి కోశాధికారిగా వ్యవహరించబోతున్నారు. మూడు రంగులతో ఉండే పార్టీ జెండాలో పిడికిలి గుర్తు ఉండబోతున్నట్టు తెలుస్తోంది. కొత్త రాజకీయ పార్టీ రిజిస్ట్రేషన్ చేసేందుకు ఢిల్లీ వెళ్లారు. ఎన్నికల కమిషన్‌తో భేటీ అయి గద్దర్ ప్రజా పార్టీ పేరును కొత్త పార్టీని రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. గద్దర్ విప్లవానికి పోరాటానికి ప్రతీక. అందువల్లే గద్దర్ ప్రజా పార్టీ జెండాను మూడు రంగులతో రూపొందించినట్లు తెలుస్తోంది. గద్దర్ అసలు పేరు విఠల్ రావు. ఉద్యమానికి ఆకర్షితులై ఆయన పాటలతో ప్రజల్లోకి వెళ్లారు. బహుజనులను జాగృతం చేసేందుకు ప్రయత్నించారు. పాటలతో ఉద్యమాన్ని రగిలించారు. పాటతోనే ప్రస్థానాన్ని ప్రారంభించి.. పాటతోనే ప్రజా ప్రస్థానాన్ని ముగిస్తానని చెప్పిన గద్దర్ ఓట్ల రాజకీయాలపై రావాలని నిర్ణయించుకున్నారు. గద్దర్ చాలా కాలంగా రాజకీయ పార్టీలతో కలుస్తున్నారు. గతంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చినప్పుడు ఆయనతో సమావేశం అయ్యారు. మునుగోడు ఎన్నికలకు ముందు కేఏ పాల్ ను కూడా కలిశారు. ఆయన సమక్షంలోనే తన ప్రజాశాంతి పార్టీ తరపున గద్దర్ ను అభ్యర్థిగా ప్రకటించారు పాల్. తర్వాత గద్దర్ సైలెంట్ అయ్యారు. ఇటీవల కేసీఆర్ పై పోటీ చేస్తానని ప్రకటిస్తారు. ఈ క్రమంలో సొంత పార్టీ పెట్టడంతో ఆ ప్రభావం ఎంత ఉంటుందన్నదానిపై విస్తృత చర్చ జరుగుతోంది.

## కామినేని గ్రూప్ చైర్మన్, ఎండీ నివాసాలపై
## ఈడీ సోదాలు



**హైదరాబాద్, జూన్ 21 (తీన్మార్ న్యూస్):** కామినేని గ్రూప్‌పై బుధవారం ఉదయం నుండి ఈడీ సోదాలు నిర్వహిస్తోంది. కామినేని గ్రూప్ చైర్మన్, ఎండీ నివాసాలపై సోదాలు జరుగుతున్నాయి. తెలంగాణలో మొత్తంగా 15 చోట్ల ఈడీ సోదాలు నిర్వహిస్తోంది. ఎస్వీఎస్ మెడికల్ కాలేజ్‌లో సైతం సోదాలు జరుగుతున్నాయి. అలాగే మెడిసిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కళాశాలలో ఈడీ సోదాలు నిర్వహిస్తోంది. షామీర్‌పేటలోని మెడిసిటీ కళాశాలలో ఏరియా అధికారులు సోదాలు చేస్తున్నారు. అలాగే.. ఫిల్మ్ నగర్ లోని ప్రతిమా కార్పొరేట్ కార్యాలయంపై సోదాలు నిర్వహిస్తోంది. ఈడీ అధికారులు రెండు టీమ్స్‌గా విడిపోయి మరీ సోదాలు నిర్వహిస్తున్నారు. ప్రతిమా గ్రూప్‌కి చెందిన ఆర్థిక లావాదేవీలపై ప్రశ్నిస్తున్నారు. హైదరాబాద్‌లో మరోసారి ఈడీ రైడ్స్ కలకలం రేపుతున్నాయి. ఇటీవలే పలువురు బీఆర్ఎస్ నేతల ఇళ్లు, కార్యాలయాలపై దాడులను ఈడీ నిర్వహించిన విషయం తెలిసిందే. వారిని విచారణకు సైతం రమ్మంటూ నోటీసులు జారీ చేసింది. నేడు బషీర్ బాగ్‌లోని ఈడీ కార్యాలయం నుంచి ఈడీ అధికారులు 11 బృందాలుగా వెళ్లారు. భారీగా సీఆర్పీఎఫ్ బలగాలతో ఈడీ బృందాలు బయలుదేరాయి. హైదరాబాద్‌తో పాటు నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్నగర్, మేడ్చల్, ఖమ్మం జిల్లాలో ఈడీ రైడ్స్ జరిగే అవకాశం ఉంది.

# కేసీఆర్ సీక్రెట్ సర్వే..?







## హ్యాట్రిక్ కోసం తీవ్ర ప్రయత్నం

### బిఆర్ఎస్ నాయకుల అభిప్రాయం..?

### తెలంగాణలో సర్వేల ప్రభావం ఏంటి.. ఎంతవరకు..?

తెలంగాణలో రాభోవు సాధారణ ఎన్నికలు పూర్తిగా సర్వేల పై ఆధారపడబోతున్నాయా అంటే అవుననే సంకేతాలే దర్శనమిస్తున్నాయి.. తెలంగాణాలో. ఇదే దారిని ప్రస్తుత అధికార పార్టీ బిఆర్ఎస్ కూడా ఎంచుకున్నట్లు సమాచారం. కేసీఆర్ కూడా మూడవ సారి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి తీవ్రంగా సన్నాహాలు చేస్తున్నట్లుగా విశ్వసనియ సమాచారం.

వివరాలు 2లో..

- తీన్మార్ న్యూస్, హైదరాబాద్


2 లో..

## పొంగులేటి, జూపల్లిల ట్విస్ట్
### కాంగ్రెస్‌కి భారీ షాక్

**హైదరాబాద్, జూన్ 21 (తీన్మార్ న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల ఏడాదిలోకి ప్రవేశించింది తెలంగాణ. దీనికి సంబంధించిన వేడి రాజుకుంటోంది. కొత్త ప్రభుత్వం ఏర్పడటానికి ఇక ఎంతో సమయం లేదు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అధికార భారత్ రాష్ట్ర సమితి.. హ్యాట్రిక్‌పై గురి పెట్టింది. వరుసగా మూడోసారి అధికారంలోకి రావడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటోంది. అటు కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దిగంది. వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ అధికారంలోకి వచ్చేలా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకుంటోంది. బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయాన్ని నిలువరించడానికి సర్వశక్తులను ఒడ్డుతోంది. కర్ణాటక ఫార్ములాను అనుసరించేలా వ్యూహాలపై కసరత్తు సాగిస్తోంది. ఈ క్రమంలో చేరికలకూ అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా- ఖమ్మం, జోగులాంబ గద్వాల జిల్లాలకు చెందిన సీనియర్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావును పార్టీలో చేర్చుకోవడానికి

మిగతా 2లో..

## ఉద్యోగుల్లో వ్యతిరేకత చల్లార్చేందుకు
## సర్కారు అడుగులు

- తొలుత ఐఆర్, ఎన్నికల ముందు ఫిట్‌మెంట్
- ఉద్యోగులకు ఒక డీఏ ప్రకటించిన సర్కారు
- ఎన్నికల ముందు మచ్చిక చేసుకునేలా పావులు


2లో


2లో

## అర్చకులకు దూపదీప నైవేద్యం పథకం

పత్రాలను అందజేసిన మంత్రి హరీష్‌రావు



## కార్డన్ సెర్చ్ ఎందుకు నిర్వహిస్తారు...?

2 లో..



న్యాయవాది
ఎస్.ఆర్.ఆంజనేయులు

# కేసీఆర్ సీక్రెట్ సర్వే..?


**హ్యాట్రిక్ కోసం తీవ్ర ప్రయత్నం**

**బిఆర్ఎస్ నాయకుల అభిప్రాయం..?**

**తెలంగాణలో సర్వేల ప్రభావం ఏంటి.. ఎంతవరకు..?**



**హైదరాబాద్, జూన్ 21 (తీన్మార్ న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలైపోయింది. హ్యాట్రిక్ కొట్టాలని గులాబీ బాస్ కేసీఆర్ ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌ను మూడోసారి అధికారంలోకి రానివ్వకూడదని కాంగ్రెస్ బీజేపీ వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ చాణక్యుడిగా పేరుగాంచిన కేసీఆర్ ప్రతిపక్షాల ఊహకందని రీతిలో వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గాల వారీగా రహస్య సర్వేలు నిర్వహించిన బాస్ అన్నిపార్టీల కంటే ముందుగానే అభ్యర్థులను ప్రకటించడానికి సర్వం సిద్ధం చేసుకున్నారు. ఇంతకీ ఈ ప్రకటన ఎప్పుడు ఉండొచ్చు..? ఎన్ని విడతలుగా అభ్యర్థుల జాబితా ప్రకటించబోతున్నారు..? బీఆర్ఎస్ శ్రేణులు ఏమంటున్నాయి..? సీక్రెట్ సర్వేలు ఎలా చేశారు.. తెలంగాణలో మొత్తం 119 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఈసారి ఎలాగైనా సరే 100 స్థానాల్లో గెలిచి.. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావలన్నది కేసీఆర్ ఆలోచన. ఇందుకు ఎన్నికలకు ఏడాది ముందు నుంచే అన్నీ వ్యూహాత్మకంగా చేసుకుంటూ వస్తున్నారట. మొదట అన్ని అసెంబ్లీ స్థానాల్లో మూడో కంటికి తెలియకుండా రహస్య సర్వేలు చేయించారట. ఇందులోని డేటా ఆధారంగా కేటాయించాలనుకున్న వారికి కేసీఆర్ పాస్‌మార్క్ స్కేలు పెట్టుకున్నారట. అసెంబ్లీ టికెట్ రావాలంటే 35 శాతంతో పాసైతే సరిపోదు.. కచ్చితంగా 40 నుంచి 45 శాతం వరకు పాజిటివ్ రేటింగ్ ఉంటేనే ఈసారి బీఫారం ఇవ్వాలని గులాబీ బాస్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇలా ఎవరికైతే పాస్ పర్సెంటేజ్ ఉంటుందో వారందరి పేర్లతో తొలి జాబితాను రిలీజ్ చేయడానికి సీఎం సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒకవేళ 35 శాతం కూడా లేకపోతే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో టికెట్ ఇవ్వకూడదని సార్ ఫిక్సయ్యారట. ఎందుకంటే ఈ ఎన్నికలను చాలా ప్రతిష్టాత్మకంగా బాస్ భావిస్తున్నారు.. ఏ ఒక్క స్థానాన్ని చేజేతులారా పోగొట్టుకోకూడదన్నదే టార్గెట్!. ఎలాంటి పైరవీలకు చోటు లేకుండా బంధుత్వం, సన్నిహిత సంబంధాలు ఇలాంటివి అస్సలే చూడకుండా కేసీఆర్ సీక్రెట్ సర్వేలు చేయించారని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అన్నీ అనుకున్నట్లు జరిగితే జులై 15 తర్వాత ఏ క్షణంలో అయినా బీఆర్ఎస్ అభ్యర్థుల తొలి జాబితాను స్వయంగా కేసీఆర్ ప్రకటించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. తొలిజాబితాలో మొత్తం 80 మంది అభ్యర్థులను ప్రకటించబోతున్నారని తెలుస్తోంది.



తొలి జాబితాలో ఉండే ఆ 80 మంది ఎవరన్న దానిపై ఇప్పుడు బీఆర్ఎస్ వర్గాల్లో, ఆశావహుల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈసారి అయినా కేసీఆర్ కరుణించి ఎమ్మెల్యే టికెట్ ఇస్తారనుకున్న వారికి సీక్రెట్ సర్వేతో టెన్షన్ మొదలైందట. అయితే సరిగ్గా జులై రెండోవారంపైనే ఎందుకు ప్రకటన అంటే దీనికి పెద్ద ప్లానే ఉందట. ముందుగా ప్రకటన చేస్తే ఎక్కడైతే నెగిటివ్ ఉందో దాన్ని సరిచేసుకునేందుకు ఎమ్మెల్యేలకు ఛాన్స్ ఇచ్చినట్లు అని బీఆర్ఎస్ వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పట్నుంచి మరింత గ్రాఫ్ పెంచుకుని ఎక్కడ తేడాలున్నాయనేది నెగిటివ్‌ను పాజిటివ్ చేసుకునేందుకు ఈ వ్యవధిని బాస్ ఇస్తున్నారట. అంతేకాదు. ప్రకటన తర్వాత ఇక ఎమ్మెల్యేలంతా నియోజకవర్గాలకే పూర్తిగా పరిమితం కావాలని కీలక ఆదేశాలు కేసీఆర్ ఇవ్వబోతున్నారట. అంటే మొదటి జాబితాలో పేర్లు వచ్చిన వారికి కనీసం నాలుగు నెలలు సమయం దొరుకుతుందన్న మాట. దీంతో గ్రాఫ్ పెంచుకోవచ్చు.. అదే విధంగా కొద్దో గొప్పో ఉన్న వ్యతిరేకతను ప్రజల్లోకి వెళ్లి తగ్గించుకొని ఎన్నికల నాటికి నియోజకవర్గంపై పూర్తిస్థాయిలో పట్టు సాధించుకోవచ్చన్నది కేసీఆర్ ప్లానట.

# పొంగులేటి, జూపల్లిల ట్విస్ట్

## కాంగ్రెస్‌కి భారీ షాక్

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైన చర్యలన్నింటినీ పూర్తి చేసింది కాంగ్రెస్. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు పొంగులేటి. ఆ తరువాత చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్‌లో జాయిన్ అయ్యారు గానీ అక్కడ ఎక్కువ కాలం పాటు కొనసాగలేకపోయారు. జూపల్లి కృష్ణారావు పరిస్థితీ అంతే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరినప్పటికీ.. ఆ పార్టీకి దూరం అయ్యారు. ఇప్పుడిక మళ్లీ సొంతగూటికి చేరబోతోన్నారు జూపల్లి. పొంగులేటితో కలిసి కాంగ్రెస్ కండువాను కప్పుకోవడానికి సమాయాత్తమౌతోన్నారు. దీనికోసం వారిద్దరూ ఇవ్వాళ తమ అనుచరులతో సమావేశం అయ్యారు. ఈ భేటీ తరువాత కాంగ్రెస్‌లో చేరబోతోన్న విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తారని భావించినప్పటికీ.. అలా జరగలేదు. కాంగ్రెస్ పార్టీలో చేరికపై ఇప్పటికిప్పుడు స్పష్టత ఇవ్వలేమని పొంగులేటి- జూపల్లి జాయింట్‌గా తేల్చి చెప్పారు. వారిద్దరూ సంయుక్తంగా విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో చేరికపై చాలావరకు నిర్ణయం తీసుకున్నామని చెబుతూనే కాకపోతే.. అనే ట్విస్ట్ ఇచ్చారు పొంగులేటి. తామిద్దరం తమ తమ అనుచరులతో మరో దఫా సమావేశం కావాల్సి ఉందని, ఇంకా చాలా విషయాలు మాట్లాడాల్సి ఉందని పొంగులేటి స్పష్టం చేశారు. పార్టీ వివరాలు, చేరిక, తేదీ, సమయం తరువాత ప్రకటిస్తామని అన్నారు. తమ నిర్ణయం కోసం ఉత్కంఠతతో ఎదురు చూస్తోన్న తెలంగాణ బిడ్డలందరికీ ఈ విషయాన్ని తెలియజేస్తోన్నామని వివరించారు. తాము ఏ నిర్ణయం తీసుకుంటామనే విషయంపై ఇన్ని రోజులు ఎదురు చూశారని, ఇంకొద్దిరోజులు ఓపిక పట్టాలని విజ్ఞప్తి చేశారు. మూడు లేదా నాలుగు రోజుల్లోనే తేల్చేస్తామనీ పొంగులేటి స్పష్టం చేశారు. ఈ విషయంలో జాప్యం జరుగుతున్నందుకు క్షమించమని యావత్ తెలంగాణ బిడ్డలను ఈ వేదిక ద్వారా కోరుకుంటున్నానని అన్నారు. చివరి నిమిషంలో పొంగులేటి-జూపల్లి ఈ ట్విస్ట్ ఇవ్వడం ప్రాధాన్యతను సంతరించుకుంది.





# కార్డన్ సెర్చ్ ఎందుకు నిర్వహిస్తారు...?

**న్యాయవాది ఎస్.ఆర్.ఆంజనేయులు**

**(తీన్మార్ న్యూస్ ఫాక్ట్స్ ఇన్ యాక్ట్స్)** ప్రజల భద్రత దృష్ట్యా ప్రజల్లో ధైర్యం కల్పించడంతో పాటు నేరస్థులను పట్టుకునేందుకు నేరాల నియంత్రణ కోసం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వ హించడం జరుగుతుంది. కొత్త వ్యక్తులకు ఇల్లు అద్దెకు ఇచ్చేముందు పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతనే ఇవ్వాలని, అనుమానితులు గ్రామాల్లో కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని న్యాయవాది ఎస్.ఆర్.ఆంజనేయులు సూచించారు. కార్డెన్ సెర్చ్ నిర్వహించినపుడు వాహనాలకు సరైన పత్రాలు ఉన్నాయో లేదో తనిఖీ చేస్తారు. రౌడీ షీటర్లను కూడా అదుపులోకి తీసుకోవచ్చు. అంతేకాకుండా ప్రతి ఇంటిలోని సభ్యుల వివరాలను అడిగి తెలుచుకోవచ్చు. ప్రతి పౌరుడు బాధ్యతగా సమాజంలో జరుగుతున్న అక్రమాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసలౌతున్నారని ఆయన అన్నారు. గంజాయి,మద్యం మత్తులో యువత అరాచకాలు చేస్తున్నారని, ఎవరికైనా ఇటువంటి సమస్యలు ఉంటే నేరుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని న్యాయవాది కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుటకు పోలీసులు కృషి చేస్తారు. అలాగే ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు మీ ఏరియాలో తిరుగుతుంటే పోలీసులకి ఫిర్యాదు చేయాలని సూచించారు. కొన్ని సంద్భల్లో గ్రామంలోకి వచ్చి ప్రధాన రహ దారులను పోలీసులు దిగ్భందించి గ్రామంలోకి వచ్చివెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అద్దెకు ఉంటున్న స్థానికేతరుల గుర్తింపు కార్డులను పరిశీలిస్తారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలిస్తారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రజల్లో ధైర్యం కల్పించడంతో పాటు నేరస్థులను పట్టుకునేందుకు కార్డన్ సెర్చ్ నిర్వ హించడం జరుగుతుంది. కొత్త వ్యక్తులకు ఇల్లు అద్దెకు ఇచ్చేముందు పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతనే ఇవ్వాలని, అనుమానితులు గ్రామాల్లో కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని న్యాయవాది ఎస్.ఆర్.ఆంజనేయులు సూచించారు. కార్డెన్ సెర్చ్ నిర్వహించినపుడు వాహనాలకు సరైన పత్రాలు ఉన్నాయో లేదో తనిఖీ చేస్తారు. రౌడీ షీటర్లను కూడా అదుపులోకి తీసుకోవచ్చు. అంతేకాకుండా ప్రతి ఇంటిలోని సభ్యుల వివరాలను అడిగి తెలుచుకోవచ్చు. ప్రతి పౌరుడు బాధ్యతగా సమాజంలో జరుగుతున్న అక్రమాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసలౌతున్నారని అన్నారు. గంజాయి,మద్యం మత్తులో యువత అరాచకాలు చేస్తున్నారని, ఎవరికైనా ఇటువంటి సమస్యలు ఉంటే నేరుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని న్యాయవాది కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుటకు పోలీసులు కృషి చేస్తారు. అలాగే ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు మీ ఏరియాలో తిరుగుతుంటే పోలీసులకి ఫిర్యాదు చేయాలని సూచించారు. కొన్ని సంద్భల్లో గ్రామంలోకి వచ్చి ప్రధాన రహ దారులను పోలీసులు దిగ్భందించి గ్రామంలోకి వచ్చివెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అద్దెకు ఉంటున్న స్థానికేతరుల గుర్తింపు కార్డులను పరిశీలిస్తారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలిస్తారు.

# కరీంనగర్ సిగలో మరో మణిహారం

## కేబుల్ బ్రిడ్జి ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్

**కరీంనగర్, జూన్ 21 (తీన్మార్ న్యూస్):** అధునాతన రోడ్లు, నలువైపులా అద్భుతమైన సెంట్రల్ లైటింగ్ తదితర హంగులతో అభివృద్ధిలో దూసుకెళ్తున్న కరీంనగర్ సిగలో మరో మణిహారం చేరుతున్నది. మానేరు నదిపై రూ.224 కోట్లతో విదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన తీగల వంతెనను మంత్రి కేటీఆర్ బుధవారం ప్రారంభించనున్నారు. కరీంనగర్ సిగలో మరో మణిహారం బుధవారం కేబుల్ బ్రిడ్జిని ప్రారంభించారు. మంత్రి కేటీఆర్ కరీంనగర్‌లో మానేరుపై 224 కోట్లతో నిర్మాణం ముఖ్య అతిథిగా మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. కరీంనగర్ అధునాతన రోడ్లు, నలువైపులా అద్భుతమైన సెంట్రల్ లైటింగ్ తదితర హంగులతో అభివృద్ధిలో దూసుకెళ్తున్న కరీంనగర్ సిగలో మరో మణిహారం చేరుతున్నది. మానేరు నదిపై రూ.224 కోట్లతో విదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన తీగల వంతెనను మంత్రి కేటీఆర్ బుధవారం ప్రారంభించనున్నారు. ఈ బ్రిడ్జిపై దేశంలోనే తొలిసారిగా డైనమిక్ లైటింగ్ ఏర్పాటు చేస్తుండటం విశేషం. హైదరాబాద్‌లోని దుర్గం చెరువు తర్వాత రాష్ట్రంలో నిర్మించిన రెండో కేబుల్ బ్రిడ్జి ఇది. మానేరు నదిపై కరీంనగర్ నుంచి సదాశివపల్లి మీదుగా వరంగల్ ప్రధాన రోడ్డుకు కలిసేలా దీనిని నిర్మించారు. నాలుగు వరుసలతో 500 మీటర్ల పొడవున నిర్మించిన బ్రిడ్జికి అవసరమైన కేబుల్‌ను ఇటలీ నుంచి తీసుకొచ్చారు. పాదచారుల కోసం రెండువైపులా కలిపి 1.5 మీటర్ల వెడల్పుతో ఫుట్‌పాత్ నిర్మించారు. ఈ బ్రిడ్జిపై నుంచి చూస్తే.. ఒకవైపు మధ్యమానేరు జలాశయంతోపాటు రూ.410 కోట్లతో నిర్మిస్తున్న మానేరు రివర్‌ఫ్రంట్ వ్యూ మొత్తం కనిపిస్తుంది. మంత్రి కేటీఆర్ పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొననుండగా, కార్యక్రమాల ఏర్పాట్లను మంత్రి గంగుల పర్యవేక్షిస్తున్నారు. కాగా, కేబుల్ బ్రిడ్జి, రాబోయే మానేరు రివర్ ఫ్రంట్ అందమైన ప్రకృతి దృశ్యానికి సరికొత్త వైభవాన్ని ఇవ్వ బోతున్నాయని మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.

# హైదరాబాదులో ఘోరం

## ఇద్దరు ట్రాన్స్ జెండర్ల దారుణ హత్య

**హైదరాబాద్, జూన్ 21 (తీన్మార్ న్యూస్):** హైదరాబాద్?లోని పాత బస్తీలో బుధవారం ఇద్దరు ట్రాన్స్?జెండర్ల మర్డర్?తో భయాందోళన నెలకొంది. టప్పాచబుత్రా ప్రాంతంలో ఉన్న ట్రాన్స్?జెండర్లు వారి ఇంటి నుంచి బైకుపై ఏకాంత ప్రదేశానికి వెళ్తుండగా ఈ ఘటన జరిగినట్టు సమాచారం. దుండగులు వారిపై పెద్ద పెద్ద రాళ్లు, బాకులతో దాడికి పాల్పడ్డారు. దీంతో ఇద్దరు ట్రాన్స్?జెండర్లు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఇక మే నెలలో పహాడీషరీఫ్ వద్ద మరో ఘటన జరిగింది. ఓ ట్రాన్స్?జెండర్? ఇంట్లో అజహర్ అనే ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్నాడు. అతని కుటుంబ సభ్యులు అతన్ని హత్య చేశారని ఆరోపించారు. ఇద్దరు ట్రాన్స్ జెండర్ల హత్య కేసుతో ఈ ఘటన ముడిపడి ఉందని స్థానికులు చెబుతున్నారు.

# నువ్వు మగాడివైతే టీడీపీలో ఉండి గెలువు

## గంగులకు పొన్నం సవాల్

**కరీంనగర్, జూన్ 21 (తీన్మార్ న్యూస్):** మంత్రి గంగుల కమలాకర్ వ్యాఖ్యలపై మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంత్రి గంగుల కమలాకర్ మగాడివైతే టీడీపీలో ఉండి గెలవాలని సవాల్ విసిరారు. బుధవారం పొన్నం మీడియాతో మాట్లాడుతూ ఔట్ డేటెడ్ అని మీ వినోద్ రావుని అన్నవా గంగుల అంటూ ప్రశ్నించారు. నా ఓటమి గురించి మాట్లాడుతున్నావ్ సీఎం కూతురు కవిత ఓడిపోలేదా అని వ్యాఖ్యలు చేశారు. ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్న కరీంనగర్ పార్లమెంట్‌లో వినోద్ రావు ఎంపీగా ఓడిపోలేదా అని నిలదీశారు. గంగుల దొంగ రాజకీయాలు చేస్తారని మండిపడ్డారు. దున్నపోతులా బలిసి రైతుల గురించి పట్టించుకోవట్లేదని విరుచుకుపడ్డారు. బీజేపీ నేత బండి సంజయ్, మంత్రి గంగుల ఆలయాల్లో కలుసుకుంటున్నారని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం రోజుకో పండుగను నిర్వహించడంపైనా మాజీ ఎంపీ విమర్శలు గుప్పించారు. దశాబ్ది ఉత్సవాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ బెల్ట్ షాప్‌ల పండుగ మరిచిపోయారు అంటూ పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. కాగా నిన్న మంగళవారం పొన్నం ప్రభాకర్‌పై మంత్రి గంగుల కమలాకర్ విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. మున్సిపల్ ఎన్నికల్లోనే పొన్నం విలువ బయటపడిందని... కనీసం కార్పోరేటర్‌ను కూడా గెలిపించుకోలేదని ఎద్దేవా చేశారు. ఎంఐఎం మాత్రమే కాదని.. తన మీద కేఏ పాల్, షర్మిల కూడా పోటీ చేయవచ్చన్నారు. తన పని తాను చేసుకుంటానని తన జోలికి వస్తే విడిచిపెట్టబోనని హెచ్చరించారు. తన మీద పొన్నం ప్రభాకర్, బండి సంజయ్ కేసులు వేశారన్నారు. వారిద్దరూ ఒక్కటేనన్నారు. ఈడీ, ఐటీ, సీబీఐ విచారణలో ఏమీ తేలలేదన్నారు. ఎన్నికల ముందు గానా బజానాలు రావడం సహజమేనన్నారు. బీఆర్ఎస్ 60 శాతం, కాంగ్రెస్, బీజేపీ రెండు కలిపి నలభై శాతమేనని గంగుల అన్నారు.

# ఉద్యోగుల్లో వ్యతిరేకత చల్లార్చేందుకు సర్కారు అడుగులు

**తొలుత ఐఆర్, ఎన్నికల ముందు ఫిట్‌మెంట్**

**ఉద్యోగులకు ఒక డీఏ ప్రకటించిన సర్కారు**

**ఎన్నికల ముందు మచ్చిక చేసుకునేలా పావులు**

**హైదరాబాద్, జూన్ 21 (తీన్మార్ న్యూస్):** అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్న నేపథ్యంలో తీవ్ర అసంతృప్తితో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులను మచ్చిక చేసుకునే ప్రయత్నాల్లో ప్రభుత్వం ఉందా! వారిలోని వ్యతిరేకతను తగ్గించేందుకు వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ)ను నియమించనుందా! ముందుగా మధ్యంతర భృతి ఐఆర్ ప్రకటించి పీఆర్సీ నివేదిక ఇవ్వగానే ఎన్నికల ముందు ఫిట్‌మెంట్‌ను ప్రకటించనుందా! ఈ ప్రశ్నలకు ఔను అంటున్నాయి ప్రభుత్వ వర్గాలు. ఈ మేరకు ఇప్పటికే సాధారణ పరిపాలన శాఖకు ముఖ్యమంత్రి కార్యాలయం సీఎంవో నుంచి సంకేతాలు అందినట్లు తెలిసింది. పీఆర్సీ కోసం రిటైర్డ్ ఐఏఎస్ అధికారులను పరిశీలించాలని చెప్పినట్లు సమాచారం. దాంతో, ఉద్యోగుల సర్వీసులు, వారి వేతనాలపై సంపూర్ణ అవగాహన కలిగిన రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్ అధికారుల కోసం సాధారణ పరిపాలన శాఖ జీఏడీ వేట ప్రారంభించింది. ఇది కొలిక్కి రాగానే సీఎంకు ప్రతిపాదనలు పంపుతుంది. ఆయన ఆమోదంతో పీఆర్సీని ఏర్పాటు చేస్తారు. సాధ్యమైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని పీఆర్సీని ప్రభుత్వం కోరే అవకాశమున్నట్లు తెలిసింది. నిజానికి, పీఆర్సీ పని నామమాత్రమే. అది సిఫారసు చేసిన ఫిట్‌మెంట్‌ను సీఎం ప్రకటించబోరు. తన స్వీయ నిర్ణయంతో ఫిట్‌మెంట్‌ను ప్రకటిస్తూ రావడం గత రెండు సందర్భాల్లో జరిగింది. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత అప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న 2013 పీఆర్సీకి సంబంధించిన ఫిట్‌మెంట్‌ను సీఎం భారీగా 43 శాతం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక, రాష్ట్రంలో మొదటి పీఆర్సీని 2018 మే 18న ఏర్పాటు చేశారు. అది కాస్తా 7.5 శాతం ఫిట్‌మెంట్‌ను సిఫారసు చేస్తే.. కేసీఆర్ 30 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించారు. ఇప్పుడు కీలకమైన అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా సీఎం కేసీఆర్ భారీగానే ఫిట్‌మెంట్‌ను ప్రకటించే అవకాశం ఉందని ఉద్యోగ సంఘాలు భావిస్తున్నాయి. అప్పటిలోగా మధ్యంతర భృతి (ఐఆర్)ని ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాయి.

### వ్యతిరేకతను తగ్గించుకునేందుకే...!

ప్రభుత్వ తీరుపై కొంత కాలంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకూ మూడు డీఏలను పెండింగ్‌లో పెట్టిందని, ఎట్టకేలకు సోమవారం ఒక డీఏను విడుదల చేసినా, ఇంకా రెండు పెండింగ్‌లోనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాము ఒక శాతమో రెండు శాతమో వాటా చెల్లిస్తామని పదే పదే చెబుతున్నా ఆరోగ్య పథకం ఈహెచ్ఎస్ విషయంలో ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక, సప్లిమెంటరీ బిల్లులను క్లియర్ చేయడం లేదని, మెడికల్ రీ-యింబర్స్‌మెంట్ బిల్లుల గురించి పట్టించుకోవడం లేదన్న ఆగ్రహంతో ఉన్నారు. పదోన్నతులు, బదిలీలను అటకెక్కించిందని, ఉద్యోగ నియామకాలు చేపట్టడం లేదని, కొత్త జిల్లాలకు కేడర్ స్ట్రెంథ్‌ను నిర్ధారించడం లేదని విమర్శిస్తున్నారు. అసంతృప్తులు, నిరసనల మధ్యనే ఇటీవల జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో అధికార బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థిని టీచర్లు ఓడించారు. ప్రభుత్వంపై ఉన్న తమ వ్యతిరేకతను చాటారు. ఉద్యోగులు, ఉపాధ్యాయ వర్గాలు దూరమవుతున్న అంశం ప్రభుత్వాన్ని కలవరపెడుతోంది. ఎన్నికల ముందు వారిని మరింత దూరం చేసుకోవడం మంచిది కాదని భావిస్తోంది. ఎలాగైనా ఆ వర్గాలను మచ్చిక చేసుకుని, ఎన్నికల్లో గట్టెక్కాలని యోచిస్తోంది.

# అర్చకులకు దూపదీప నైవేద్యం పథకం

## పత్రాలను అందజేసిన మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, జూన్ 21 (తీన్మార్ న్యూస్):** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం సిద్దిపేట వెంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన పూజల్లో మంత్రి హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో కొత్తగా 171 మంది అర్చకులకు దూప దీప నైవేద్యం పథకం మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. అనంతరం మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ 171 మంది పూజారులకు ధూప దీప నైవేద్యం మంజూరు పాత్రలు అందజేశామని తెలిపారు. సీఎం కేసీఆర్ 1990లో బ్రహ్మ యజ్ఞం చేశారని గుర్తుచేశారు. కొండగట్టు, ధర్మపురి లక్ష్మీనరసంహస్వామి, యాదాద్రి, కొండపోచమ్మ, కొమురవెల్లి మల్లన్న స్వామి ఇలా ఎన్నో ఆలయాలు అభివృద్ధి చేశారన్నారు. జీర్ణ దేవాలయాల పునరుద్దరణ పనులు 40 కోట్లతో జరగుతున్నాయని మంత్రి తెలిపారు. కొనయపల్లి వెంకటేశ్వర స్వామి గుడిని గొప్పగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. 2500 దేవాలయాలు కొత్త ధూప దీప నైవేద్యంలోకి తెచ్చారని అన్నారు. సీఎం కేసీఆర్ 6 వేల రూపాయల నుంచి 10 వేల రూపాయలకు పెంచారన్నారు. గతంలో 1805 దేవాలయాలకు రూ.500 ఇచ్చేవారని చెప్పారు. 2500 కలిపి 6441 దేవాలయాలకు ప్రతి నెల 10 వేల రూపాయలు ఇవ్వనున్నట్లు దీని కోసం ప్రభుత్వం ప్రతీనెల రూ.77 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. 33 జిల్లాలలో మన సిద్దిపేటకు 171 సాంక్షన్లు రావడం సంతోషకరమన్నారు. ఎక్కడ ధూప దీప నైవేద్యం ఉంటుందో అక్కడ అంతా శుభం జరుగుతుందని అన్నారు. సీఎం కేసీఆర్‌ను, మన ప్రభుత్వాన్ని అంతా దీవించాలని మంత్రి హరీష్‌రావు కోరారు.

## ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిని సన్మానించిన వాకర్స్



పెబ్బేరు, జూన్ 21(తీన్మార్ న్యూస్):

వనపర్తి జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా ఎన్నికైన పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివశంకర్ ఎన్నికై అవార్డు పొందిన సందర్భంగా బుధవారం పెబ్బేరు పిజెపి క్యాంప్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శాలువా కప్పి, పూలమాల, స్వీట్స్ తో ఘనంగా సన్మానించారు. మార్నింగ్ వాకర్స్ సభ్యులు మాట్లాడుతూ మా మిత్రుడు శివశంకర్ విద్యార్థిని విద్యార్థులను మంచిగా తీర్చిదిద్ది జిల్లాకే కాక రాష్ట్రానికి కూడా మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్, సుధాకర్, కృష్ణాజి, మహేష్, రమేష్, ఆంజనేయులు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ వేముల మహేందర్ రెండవ వర్ధంతి

- నేటి తరం యువతకు మహేందర్ ఆదర్శం
- పాల్గొన్న బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి
- సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహణ




వలిగొండ, జూన్ 21(తీన్మార్ న్యూస్):

వలిగొండ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ రెండవ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ అమరజీవి వేముల మహేందర్ చిన్న తనం నుండే సిపిఎం పార్టీకి ఆకర్షితుడై విద్యార్థి, యువజన సంఘం మండల డివిజన్ స్థాయిలో వివిధ హోదాల్లో పనిచేసి గుర్తింపు తెచ్చుకొని సిపిఎం మండల కార్యదర్శిగా జిల్లా కమిటీ సభ్యులు గా పులిగిల్ల-సుంకిషాల ఎంపిటీసీగా మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గా నిరంతరం ప్రజల కోసం పనిచేశారని అన్నారు. పార్టీలు, కులం, మతం, ప్రాంతం సంబంధం లేకుండా మండల కేంద్రంలో అందరికీ అందుబాటులో ఉండి పనిచేశాడని అన్నారు. మండల వ్యాప్తంగా ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేసి ఇళ్ల నిర్మాణం చేయాలని, పోరాటాలు నిర్వహించారని మండల కేంద్రంలో సర్వే నెంబర్ 29లో 11ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేయాలని, పోరాడి సాధించుకున్న చరిత ఆయన కు ఉందన్నారు. ఆయన లేని లోటు సిపిఎం కు తీవ్రమైన నష్టమని అన్నారు ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, కల్కురి రామచందర్, పట్టణ కార్యదర్శి గర్దాసు నర్సింహ, మండల కమిటీ సభ్యులు బుగ్గ చంద్రమౌళి, కవిడే సురేష్, దుబ్బ లింగం, నాయకులుదొడ్డి భిక్షపతి, దండెం నర్సిరెడ్డి, కవిడే కృష్ణ, తుమ్మల సంజీవ రెడ్డి, వేముల జ్యోతి బాబు, మారబోయిన ముత్యాలు, వలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నూతనగంటి గోపాల్‌ని పరామర్శించిన వద్య దేవేందర్ నాయక్



దేవరకొండ, జూన్ 21(తీన్మార్ న్యూస్):

దేవరకొండ మండలం, తూర్పుపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నూతనగంటి గోపాల్ని అతివేగంతో ప్రయాణిస్తున్న కారు ఢీకొనడంతో ప్రమాదానికి గురై సాయి సంజీవని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ రైతుబంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్యతో కలిసి గోపాల్ ను పరామర్శించారు. ఆయతో మాట్లాడి వివరాలు తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని అవసరమైతే చికిత్స కోసం ప్రత్యేక వైద్య సేవలను అందించాలని వైద్యులను కోరారు. ఆయన మాట్లాడుతూ నిత్యం రాజకీయంగా అనేక కార్యక్రమాలలో ముందుండే గోపాల్ త్వరగా కోలుకోవాలని కాంక్షిస్తూ, మునుపటిగా మరింత శక్తితో బీఆర్ఎస్ పార్టీ అభ్యున్నతి కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ నాయక్ తోపాటు యువజన నాయకులు ఏనిమల్ల రమేష్, పల్లే ప్రణయ్, ముదిగొండ నాగార్జున, తదితరులు ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు







నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూన్ 21(తీన్మార్ న్యూస్):

జిల్లాలోని నియోజకవర్గం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీ హైస్కూల్లో బుధవారం విద్యార్థులతో ఘనంగా జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గురుపున్న పాండు చే విద్యార్థులకు యోగ ఆసనాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గట్టు అలగ్జాండర్ రెడ్డి మాట్లాడుతూ యోగతో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారు. విద్యార్థులు కూడా తమ ఇంటి వద్ద ఉదయం లేచి యోగ ఆసనాలను చేసి ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మహమ్మద్ జమీరుద్దీన్, ఏనుగు యాదగిరి రెడ్డి, సిలువేరు యాదగిరి, పద్మ, ఉపాధ్యాయులు నర్ర బిక్షం రెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం





- సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్

భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 21(తీన్మార్ న్యూస్):

ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్ కోరారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్ స్టేషన్ లో స్కీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన మరియు ఎయిడ్స్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎయిడ్స్ వ్యాధి చాలా వరకు తగ్గుముఖం పట్టిందని, వ్యాధి వచ్చాక తీసుకునే జాగ్రత్తల కంటే, వ్యాధి రాకముందు తీసుకునే జాగ్రత్తలు చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు చులకనగా చూడరాదని, మానవత్వంతో వారికి మీవంతు సహాయం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్కీడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ శీరాముల నాగరాజు, ప్రాజెక్టు డైరెక్టర్ కొండమడుగు భాను కుమార్, కౌన్సిలర్ రేణుక, ఔట్ రీచ్ వర్కర్స్ శ్రవంతి, వాణి, ఆర్టీసీ సిబ్బంది అన్వర్ పాషా, వెంకటేష్, నాయకులు మేడి కోటేష్, పరుశురాములు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి
- ఇబ్రహీంపట్నం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం కాయం
- యాచారం మండలం లో కాంగ్రెస్ పార్టీ కి ఫుల్ జోష్ పెద్ద ఎత్తున్న పార్టీ లో చేరిన నాయకులు, కార్యకర్తలు





యాచారం, జూన్ 21(తీన్మార్ న్యూస్):

ఇబ్రహీంపట్నం నియోజికవర్గం, యాచారం మండలం కి చెందిన మాజీ ప్యాక్స్ చైర్మన్ నాయిని సుదర్శన్ రెడ్డి, వై ఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమృత సాగర్, కొత్తపల్లి మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి అధ్వర్యంలో సుమారు 300 వందల మంది బుధవారం మధ్యాహ్నం యాచారం డిఎస్ఆర్ పంక్షన్ హాల్ లో టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆద్వర్యం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అంతకు ముందు యాచారం మండల కేంద్రం నుండి ర్యాలీ గా విచ్చేసి స్థానిక డిఎస్ఆర్ పంక్షన్ హాల్ లో నిర్వహించిన సభకి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ప్రజలు సంతోషంగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం కాయమని అన్నారు. రానున్న రోజుల్లో మన నియోజక వర్గంలో అధికార పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరికలు ఉంటాయని అన్నారు. ఇబ్రాహీంపట్నం నియోజకవర్గం లోని ప్రజలకు అండగా ఉంటానని యువత కి తోడు గా ఉంటాను అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ లో చేరిన నాయకులు కార్యకర్తల తో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ శ్రేణులు, తధితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కక్కిరేణిలో ప్రొఫెసర్ జయశంకర్ 12వ వర్ధంతి కార్యక్రమం






రామన్నపేట, జూన్ 21(తీన్మార్ న్యూస్):

తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ జయశంకర్ 12 వ వర్ధంతి కార్యక్రమాన్ని రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఘనంగా పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామజిక కార్యకర్త వేముల సైదులు పాల్గొని వారు మాట్లాడుతూ 1952 లో జయశంకర్ నాన్ ముల్కీ ఉద్యమంలో, తర్వాత సాంబార్, ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమం, 1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఎందరికో ఆదర్శంగా నిలిచారని విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతున్న అన్యాయాల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేసి తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేసి ఆజన్మాంతం బ్రహ్మచారిగా గడిపారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను గల్లీ నుంచి ఢిల్లీ దాకా వ్యాప్తి చేయడంలో వారి పాత్ర మరవలేనిదనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పీ రాణీ, ఏ ఎన్ ఎం లు కెతమ్మ, పద్మ, బుక్ కీపర్ చిల్ల అశోక్, శ్రీను, రాజు, నర్సిరెడ్డి, ప్రసాద్, కిషన్, ఆశ కార్యకర్తలు కవిత, సూర్య కళ, మారయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి



వలిగొండ, జూన్ 21(తీన్మార్ న్యూస్):

తెలంగాణ స్వాప్నికుడు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా వలిగొండ బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో హై స్కూల్ వలిగొండ లో గల ప్రొఫెసర్ జయ శంకర్ విగ్రహం కు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గంగాధర్ రాములు, మాజీ ఎంపీటీసీ ఐటి పాముల సత్యనారాయణ, మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఐటిపాముల రవీంద్ర, మండల యూత్ అధ్యక్షుడు పల్సర్ రాజు, ఎల్లంకి నాగరాజు, పబ్బు స్వామి, బలుగూరు నరేష్ రెడ్డి, మన్యం ప్రకాష్ రెడ్డి, పబ్బు సెట్టయ్య, అఫ్రోజు సాయిని, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది సంబరం-ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం



ఇబ్రహీంపట్నం, జూన్ 21(తీన్మార్ న్యూస్):

తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా లక్ష్మీనరసింహ స్వామి పురుష సూక్త హోవ్వనం, పూర్ణాహుతి కార్యక్రమంలో ఇబ్రహపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు మాట్లాడుతూ తెలంగాణ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని దశదిశాలా చాటేలా పుణ్య క్షేత్రాల అభివృద్ధి, అద్భుతమైన వాస్తు శిల్ప కళతో యాదాద్రి దేవాలయం పునర్నిర్మాణం, కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి రూ. 500/- కోట్లు మంజూరు, రాష్ట్ర పండుగగా బోనాల పండుగ, అధికారికంగా బతుకమ్మ, క్రిస్మస్, రంజాన్, పండగల నిర్వహణ ఇది తెలంగాణకే సాధ్యమైంది అని మన ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ కే సాధ్యం అన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్స్, కమిషనర్ మహ్మద్ యూసఫ్, ప్రజాపతినిధులు, నాయకులు, మీడియా మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



యాచారం, జూన్ 21(తీన్మార్ న్యూస్):

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యాచారం మండలం మొండి గౌరెల్లి ప్రాథమిక పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా సర్పంచ్ బండిమీది కృష్ణ మాదిగ, ఉప సర్పంచ్ మేకల యాదిగిరి రెడ్డి పాల్గోన్నారు. ఈ సందర్భంగా అందరితో కల్సి యోగా చేశారు. అనంతరం సర్పంచ్ బండి మీదికృష్ణ మాదిగ, ఉప సర్పంచ్ మేకల యాదిగిరి రెడ్డి మాట్లాడుతూ యోగా ఆరోగ్యానికి మంచిది, యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యం కూడా లభిస్తుంది, యోగ అనేది ఒక కులానికో మతానికో కాదు, యోగ అందరిది, ఆధునీక బిజీ బిజీ లైఫ్ షెడ్యూల్ లో యోగాకు కొంచెం సమయం కేటాయించాలి అన్నారు. యోగా చేయడం వల్ల చాలా అనారోగ్య సమస్యలు కూడా దూరమవుతాయని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంబాబు, పాఠశాల హెచ్ఎం జగదీష్, ఉపాధ్యాయులు మల్లేష్, మహేష్, తధితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు వైఖరి మార్చుకోవాలి

ఒంగోలు :

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సీబీఐని రాష్ట్రంలోకి రావద్దన్నారని.. కేంద్ర ప్రభుత్వ సంస్థలను రాష్ట్రంలోకి అనుమతించలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు విమర్శించారు. ఒంగోలులో బుధవారం ప్రపంచ యోగా దినో త్సవం లో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడు తూ శాంతి భద్రతలు రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉంటాయని తెలిపారు. చంద్రబాబు తాను సీఎంగా ఉన్న సమయంలో అనుమతించకుంటే జగన్ పాదయాత్రలు చేసేవారా అని అంటున్నారని... ఐదేళ్లు జగన్ను రోడ్లపై నడిపించారని అన్నారు. బెంగాల్లో ఐదు వందల మం ది బీజేపీ కార్యకర్తలు హత్యకు గురైనా తాము ప్రజాస్వా మ్యయుతంగా పోరాటం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రతీ విషయంలో కేంద్రాన్ని విమర్శించటం సరికాదన్నా రు. చంద్రబాబు తన వైఖరి మార్చుకోవాలని హితవుపలికారు. చంద్రబాబు ప్రత్యేక హోదా వద్దన్నారని తెలిపా రు. ఇప్పుడు సభలు పెడుతున్న చంద్రబాబును అప్పు డు ప్రత్యేక హోదా ఎందుకు వద్దన్నారో ప్రశ్నిస్తున్నారా అని అడిగారు. చంద్రబాబు బీజేపీ పెద్దలను వెళ్లి కలసివచ్చారని.. వారు పొత్తులపై నిర్ణయం తీసుకుంటా రని సోము వీర్రాజు పేర్కొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎన్.శ్రీనివాస్ కు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు



**వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్‌కు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును రాష్ట్ర వ్యవసాయ, మార్కెటిం మరియు సహకార మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ పవార్ నందలాల్ చేతుల మీదుగా అందజేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు గాను గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేశారు. అలాగే అధ్యాపకులు యాదగిరి గౌడ్, సత్తెమ్మ, దాంసింగ్, మరియు రఘునందన్ లకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కింది. వీరికి బోధనతోపాటు ఎన్ఎస్ఎస్ లో అందిస్తున్న సేవలకు ఈ అవార్డు దక్కింది. కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు డాక్టర్,,ఎన్.శ్రీనివాస్ కు అభినందనలు తెలియజేశారు. డాక్టర్ ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని కళాశాలలో నాణ్యమైన విద్యా ప్రమాణాలు ఇంకా మెరుగయ్యేలాగా చూస్తానని పేర్కొన్నారు.

## యాదాద్రి లక్ష్మి నరింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పైలెట్




**యాదద్రి, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఈరోజు యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మి నరసింహ చ్యారులు వారు వేద పండితులతో కలిసి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ పండితులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషంగా ఉండాలని ఆ భగవంతుడు ని కోరుకున్నానన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో యాదాద్రి పుణ్యక్షేత్రం అద్భుతంగా అభివృద్ధి జరిగిందని అన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం





**సూర్యాపేట టౌన్, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఉదయం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 16 వ వార్డు శ్రీరామ్ నగర్ లో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక యోగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువు గట్ల సోమయ్య మాట్లాడుతూ మానవుల ప్రశాంత జీవనానికి, సంపూర్ణ ఆరోగ్య కరమైన జీవనశైలికి యోగా ఒక అత్యుత్తమ సాధనం అని అందుకే ప్రతిరోజు యోగాను అభ్యాసం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ నిర్వాహకులు కలకోట అనిత, లక్ష్మయ్య, శ్రవణ్ కుమార్ లు యోగా గురువు గట్ల సోమయ్యను ఘనంగా సన్మానించారు. 16వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ సలిగంటి సరిత వీరేందర్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగవెల్లి ప్రభాకర్, పట్టణ ప్రముఖులు ఎండీ ఆభిద్, గజ్జల వెంకటరెడ్డి, చల్లమల్ల నరసింహ, తోనకునూరి సంతోష్ కుమార్, కీసర అంజన్ రెడ్డి, సంద్యాల వినోద్, ఉల్లెందుల సుదర్శన్, ఆవుల వెంకన్న, మడిపడిగ సైదులు, నాగవెల్లి దశరథ, పోతుగంటి రామారావు, డాక్టర్ అనిల్ కుమార్, అంకిరెడ్డి, వెంకట్ రెడ్డి, పరిపూర్ణాచారి, రాగం విజయ్, దాసరి వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బేబీ అన్విక పుట్టిన రోజు

- ముత్తిరెడ్డిగూడెం ప్రైమరీ పాటశాలల్లో బ్యాగులు, పుస్తకాల పంపిణీ
- భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తాం
- తల్లి తండ్రులు ఎరుకలి సందీప్ కావ్య కుమారి
- ప్రభుత్వ పాటశాలలకు దాతల సహకారం అవసరం
- ప్రధాన ఉపాధ్యాయురాలు రాధిక



**మోటకొండూరు, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ప్రైమరీ పాటశాలల్లో ముత్తిరెడ్డిగూడెం గ్రామ వాస్తవ్యులు ఎరుకల సందీప్, సాయి కావ్య కుమారి దంపతుల కూతురు బేబీ అన్విక పుట్టినరోజు సందర్భంగా 40 మంది విద్యార్థులకు బుధవారం వారి కుటుంబ సభ్యులతో కలిసి బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేశారు. కార్య క్రమంలో భాగంగా మొదట బేబీ అన్విక ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తమ పుట్టినరోజు సందర్భంగా చాక్లెట్స్ పంచింది అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు అన్విక కి తరగతికి గదిలో క్లాప్స్ కొడుతూ ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తల్లి తండ్రులు, నానమ్మ తాత, అమ్మమ్మ తాత, బాబా యి తో కలిసి బ్యాగులు, నోట్ పుస్తకాలు విద్యార్థులకు అందజే శారు. ఈ సందర్భంగా అన్విక తల్లి తండ్రులు ఎరుకల సందీప్, సాయి కావ్య కుమారి మాట్లాడుతు మా కూతురు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, విద్యార్థులు ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని పెట్టుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని అన్నారు. భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ప్రధాన ఉపాధ్యాయురాలు రాధిక మాట్లాడుతూ అన్విక పుట్టినరోజు సందర్భంగా మా పాటశాల విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాటశాలల్లో చదివే విద్యార్థులు దాదాపుగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల వారే ఉంటారని వారికి దాతలు సహకరిస్తే మరింత ప్రోత్సాహకంగా ఉంటుందని అన్నారు. ప్రతి గ్రామంలో గ్రామస్థులు ప్రభుత్వ పాటశాలలను కాపాడుకోవాలని అందుకోసం తమ పిల్లలని ప్రభుత్వ పాటశాల్లో చేర్పించాలని కోరారు. ప్రయివేట్ పాటశాలల మూలంగా విద్యార్థులు లేక ముత్తిరెడ్డిగూడెం పరిసర ప్రాంత గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాటశాలలు మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. దాతల సహాకారంతో పాటశాలకు పలు సేవా కార్యక్రమాలు చేయడంలో భాగస్వామ్యం అవుతు తమ పిల్లలని ప్రభుత్వ పాటశాల్లో చదువుపిస్తున్న గ్రామస్థుడు కంచర్ల బిరప్ప ని అభినందించారు. కార్యక్రమంలో అన్విన తాతా రేకల సత్యనారాయణ, అమ్మ ప్రేమ ఒలిక్కిపడేలా ఓ అద్భుతమైన పాటని పాడారు. వచ్చే స్వతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తమ వంతు సహాయంగా బహుమతులు అందజేస్తామని హామీ ఇవ్వడంతో ప్రధానోపాధ్యాయురాలు రాధిక వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు ప్రధాన ఉపాధ్యాయు రాలు రాధిక, ఉపాధ్యాయురాలు జ్యోతిలను సన్మానించారు. ఉపాధ్యాయ బృందం కూడా కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు రాధిక, బేబీ అన్విక తల్లి తండ్రులు ఎరుకల సందీప్, సాయి కావ్య కుమారి, కుటుంబ సభ్యులు తాత ఎరుకలి సత్తయ్య, నానమ్మ ఆండాలు, తాత రేఖల లక్ష్మీ నారాయణ, అమ్మమ్మ వీర లక్ష్మీ, బాబాయి ఎరుకలి కృష్ణ, పులి సత్తయ్య, ఉపాధ్యాయురాలు జ్యోతి, గ్రామస్థులు కంచర్ల బిరప్ప తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తకు గుర్తింపు లేదు





- బిఆర్ఎస్ పార్టీకి ముకుమూడిగా రాజీనామా
- రాజీనామా చేసిన 50 మంది నేతలు
- త్వరలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నట్టు ప్రకటన

**సూర్యాపేట టౌన్, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

పార్టీలో క్రియాశీలక కార్యకర్తలకి నాయకుడు నుండి గుర్తింపు లేని దగ్గర ఉండలేమని కార్యకర్తను పట్టించుకోని ఏ నాయకుడు సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించలేడని, సూర్యాపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పెదిరెడ్డి రాజా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శనగని రాంబాబు గౌడ్, మాజీ మండల పార్టీ టిఆర్ఎస్ అధ్యక్షులు మోదుగు నాగిరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భాష పంగు భాస్కర్, సూర్యాపేట జిల్లా టిఆర్ఎస్ నాయకులు నేరెళ్ల మధు గౌడ్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో కార్యకర్తకు ప్రాధాన్యత లేదని కనీసం మంత్రి కార్యకర్తను గుర్తించే పనిలో లేదని వారు అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో చేరిన నాటి నుండి తనకు తగిన ప్రాధాన్యత లేదని క్యాంప్ ఆఫీసుకు తాను ఎందుకు రావడం లేదని కనీసం ఒక్క రోజైనా తనకు మంత్రి నుండి ఫోన్ కాల్ రాలేదని పెద్దిరెడ్డి రాజా వాపోయారు. మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ స్థానాలు కనీసం చైర్మన్ ను ఎన్నుకోలేని స్థితిలో గెలిచారని, ఇండిపెండెంట్ ల కొనుగోలుతో సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ చేజిక్కించుకుందని ఆయన అన్నారు ఆ తర్వాత ప్రకటించిన మండల కమిటీలను గాని, సూర్యాపేట పట్టణ కమిటీలలో గాని, ప్రాధాన్యత క్రమం లేకుండా ఒక సీనియర్ నాయకుడైన తను కూడా సంప్రదించకుండా ఒంటెద్దు పోకడతో కమిటీలు వేశారని, తన నమ్ముకున్న అనుయాయులకు మొండి చేయి చూపారని ఆయన అన్నారు. తాను 35 సంవత్సరాల పైగా టిడిపిలో కొనసాగానని 19 సంవత్సరాల వయసులో సూర్యాపేట నియోజకవర్గంలో టిడిపి జెండా పట్టుకుని ఒకటే పార్టీలో అన్ని సంవత్సరాలు పనిచేశానని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాను నేరుగా పేరు పెట్టి పిలిచే స్థాయికి ఎదిగినందుకు సంతోషించానని తెలంగాణలో టిడిపి బ్రతికి బట్ట కట్టలేని స్థితిలో ఉన్నప్పుడు తాను మంత్రి జగదీశ్ రెడ్డి నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీలో చేరానని గుర్తు చేశారు. తాను టిఆర్ఎస్ పార్టీలో చేరినప్పుడు సూర్యాపేట జిల్లా టిడిపి అధ్యక్షుడిగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆ రోజు నుండి ఈరోజు వరకు ఏ ఒక్క రోజైనా మంత్రి పిలిపించుకొని సలహాలు గానీ, సూచనలు గాని, స్వీకరించలేదని ఈ విషయము తనకు ఎంతో బాధించిందని అన్నారు పార్టీలో చేరినంత మాత్రాన ఎదురెల్లి నమస్కారం పెట్టి ఉత్తి చేతులతో కూర్చోవాల్సిందే నాని ఆయన వాపోయారు. తాను ఏ పార్టీలో ఉన్న, ఏ పని అప్పగించిన కష్టపడి పనిచేసి సక్సెస్ సాధించేవరకు విశ్రమించానని అలాంటిది తనకు టిఆర్ఎస్ పార్టీలో ప్రాధాన్యత తగ్గిందని అన్నారు. కాంగ్రెస్ లో త్వరలో చేరుతాము ఈరోజు నిర్వహించిన విలేకరుల సమావేశం ఉద్దేశం తాము త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు పెద్దిరెడ్డి రాజా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ లో తమకు రేవంత్ రెడ్డి బాస్ అని ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలో ఎవరికి టికెట్ వచ్చినా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా భారీ స్థాయిలో ప్రజా ప్రతినిధుల చేరిక ఉంటుందని వార్డు స్థాయి మెంబర్ల నుంచి సర్పంచ్ వార్డు కౌన్సిలర్లు వివిధ హోదాలో ఉన్న వారందరూ తమతో పాటు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారని ఆయన తెలిపారు. మంత్రిపై విమర్శలు లేని సమావేశం కాగా పార్టీని వీడి రాజీనామా చేసి వేరే పార్టీలోకి వెళ్లే ఎవరైనా కానీ గతంలో ఉన్న పార్టీని ఆ పార్టీ నాయకుని విమర్శించి పార్టీని వేయడం సహజం కానీ బుధవారం నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ అసమతి నేతల విలేకరుల సమావేశంలో పెద్దిరెడ్డి రాజా శనగని రాంబాబు గౌడ్, నేరెళ్ల మధు గౌడ్, అంత మంత్రి మీద వ్యక్తిగతంగాను పార్టీ పరంగాను విమర్శలు చేయలేదు కార్యకర్తలను నాయకుడు పట్టించుకోవాలని మునుముందు ఆ పని మంత్రి జగదీశ్ రెడ్డి చేస్తే లీడర్లను క్యాదర్ను కాపాడుకోవచ్చు అని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి కళ్యాణ్, సాజిద్ ఖాన్, మాజీ కౌన్సిలర్ కొండగడుపుల సూరయ్య, మాజీ సర్పంచ్ దున్న బాబు, గోపగాని గిరి గౌడ్, రాపర్తి వెంకటేశం, రాపర్తి సురేష్ గౌడ్, రాచకొండ దేవయ్య, ధరావత్ దస్రు ఎలుగూరి రవి, ఎలుగూరి వెంకన్న, గుణగంటి మధు, కొండా రాజేష్, వీరమల్ల రవి, పిడమర్తి కళ్యాణ్, సలిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు



**సూర్యాపేట టౌన్, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

జిల్లా కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆయన ఆశయాలు, దిశా నిర్దేశనంతో కేసీఆర్ ఆధ్వర్యంలో, ఉద్యమకారులు, ప్రజానీకం సహకారంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించి, ప్రస్తుతం దేశంలో ఒక మార్గదర్శి రాష్ట్రంగా వ్యవసాయం, పారిశ్రామిక, సాఫ్ట్‌వేర్ రంగాల్లో ముందుకు సాగుతోంది. ఆయనపై గౌరవంతోనే కేసీఆర్ ఒక జిల్లాకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అని పేరు పెట్టి గౌరవించారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశించిన తెలంగాణ ప్రజల గుండెచప్పుడు కావాలని ఆశిద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల కరుణాకర్ రెడ్డి, సుంకరి రమేష్, చింతలపాటి భరత్, బత్తుల జానీ, కార్యదర్శి కెవి సీతారామశాస్త్రి, లైబ్రేషన్స్ శ్యాంసుందర్, రంగారావు, నోముల లింగయ్య, ఎల్గూరి రమా కిరణ్ గౌడ్, ఏస్ కే రఫీ, అమరవాది శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేసిన కౌన్సిలర్ భగత్



**భువనగిరి టౌన్, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

పట్టణంలోని ఏడో వార్డు హనుమన్ వాడకు చెందిన ఉడుత మల్లేష్ ఇటీవలే గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి దశదినకర్మ సందర్భంగా 50 కేజీల బియ్యాన్ని స్థానిక కౌన్సిలర్ డిద్దికాడి భగత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిద్దికాడి శీను, నరాల రమేష్, పెంట వెంకట్, భీమరి యాదగిరి, మృతుడి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల సాధన కమిటీ దీక్ష కి విరాళం అందజేసిన జర్నలిస్టు ముత్యాల నర్సింహులు



**రాజపేట, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్ ను విడుదల చేయాలని కోరుతు 316వ రోజు చుట్టు ఉన్న గ్రామ ప్రజల సమక్ష%శీ% లో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు రిలే నిరహారా దీక్ష కి రూ.5000/- ఆర్థిక సహాయం నగతు విరళంగా దీక్షశిబరం జెఏసి కి పంపించిన రఘునాథపురం గ్రామ నివాసుడు హైదరాబాద్ లో జర్నలిస్ట్ గా ఉన్న ముత్యాల నర్సింహులు తాను పుట్టిపెరిగిన గ్రామం నూతన మండలం ఏర్పడలని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ పురం గ్రామ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్,చల్లురి చిన్నపోచయ్య, బండరీ రాజు, గంధమల్ల వెంకటేశం, కలకుట్ల కొమురయ్య, ఎలగందుల శ్రీనివాస్, బొమ్మ నరేశ్,కటకం నగేష్, కటకం శి, బల్ల నరహరి, బొమ్మ నరేశ్, కటకం ప్రశాంత్, కటకం గణేష్, బోగ పాండు, గణపురం నర్సింహులు, బల్ల బాలరాజు, లెల్లెపటి పాపిరెడ్డి, యం.డి.హుషేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, తాటి ప్రభాకర్, ఆడెపు శ్రీశేలం, మండల ఏర్పాటే లక్యంగా దీక్షలలో పాల్గోన్న అన్ని గ్రామాల (జె.ఎ.సి) అఖిలపక్షనాయకులు పాల్గొన్నారు.

## యోగ ద్వారా వైరుధ్యాలు చెరిపేయాలి

**న్యూయార్క్, జూన్ 21 (తీన్మార్ న్యూస్) :**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ భారత ప్రజలనుద్దేశించి అమెరికా నుంచి ప్రసంగించారు. వీడియో సందేశం ద్వారా మీ అందరితో కనెక్ట్ అవుతున్నానని, కానీ యోగా కార్యక్రమం మిస్ కావడం లేదన్నారు ప్రధాని మోదీ. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5.30 గంటలకు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో జరిగే భారీ యోగా కార్యక్రమంలో పాల్గొంటాను అన్నారు. భారత్ పిలుపు మేరకు ప్రపంచంలోని 180కి పైగా దేశాలు ఏకతాటిపైకి రావడం చారిత్రాత్మకం అని అభిప్రాయపడ్డారు. 2014లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతిపాదన వచ్చినప్పుడు రికార్డు స్థాయిలో దేశాలు మద్దతిచ్చాయి. అప్పటి నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవం ద్వారా యోగా ప్రపంచ ఉద్యమంగా మారింది. ఓషన్ రింగ్ ఆఫ్ యోగాతో ఈ ఏడాది యోగా డే కార్యక్రమాలు మరింత ప్రత్యేకమయ్యాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు వసుధైవ కుటుంబకం ఆధారంగా యోగా చేస్తున్నారు. యోగా మనకు ఆరోగ్యాన్ని, ఆయుష్‌ను, బలాన్ని ఇస్తుందని మన గ్రంథాల్లో చెప్పారు. మనలో ఎంతమంది యోగా శక్తిని అనుభవించారు? వ్యక్తిగత స్థాయిలో మంచి ఆరోగ్యం ఎంత ముఖ్యమో మనందరికీ తెలుసు. యోగా శక్తివంతమైన సమాజాన్ని నిర్మిస్తుంది. స్వచ్ఛభారత్ వంటి అంశాల్లో స్టార్టప్‌లకు గత కొన్నేళ్లుగా కనిపించిన అసాధారణ వేగం ఈ శక్తి ప్రభావాన్ని చూపిందని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశ సంస్కృతి, సామాజిక నిర్మాణం, ఆధ్యాత్మికత, దార్శనికత ఎప్పుడూ కొత్త ఆలోచనలను స్వీకరించే, ఆదరిస్తుందన్నారు. ఎల్లప్పుడూ స్వాగతిస్తున్నామన్నారు. మనం భిన్నత్వాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్నామని అలాంటి ప్రతి అవకాశాన్ని యోగా బలపరుస్తుందన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యోగా ద్వారా మన వైరుధ్యాలు చెరిపేయాలి. యోగా ద్వారా మన అడ్డంకులను అధిగమించాలి. ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్ ను ప్రపంచానికి అందించాలి. కర్మలో నైపుణ్యమే యోగం అని చెప్పారు. మనందరికీ ఈ మంత్రం చాలా ముఖ్యమైంది. యోగాతో మన ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని, ఈ తీర్మానాలను అలవర్చుకుంటామని విశ్వసిస్తున్నాను.ఆరోగ్యమే మహా భాగ్యందేశ్వవ్యాప్తంగా 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం నుంచి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో యోగా చేస్తున్నారు. యోగా దినోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ బుధవారం హిమాచల్ ప్రదేశ్‌లోని హమీర్‌పూర్‌లో యోగా చేశారు. హమీర్ పూర్ లో యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకులకు అనురాగ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై.. అందరితో కలిసి యోగా చేశారు. ఈ సందర్భంగా అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. ఆరోగ్యం కోసం యోగా అందరూ చేయాలని కోరారు.భారతీయ జనతా పార్టీ (బిజెపి) జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా బుధవారం గురుగ్రామ్‌లోని తౌ దేవి లాల్ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి కూడా హరిద్వార్‌లో యోగా చేశారు.జబల్‌పూర్‌లోని గ్యారీసన్ గ్రౌండ్‌లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకర్, మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్, ఆయుష్ మంత్రి సర్బానంద్ సోనోవాల్ యోగా చేశారు. కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్ పూణేలో, అశ్వినీ వైష్ణవ్ బాలాసోర్ లో జరిగిన కార్యక్రమంలో యోగా చేశారు.ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో సాయంత్రం జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోడీ పాల్గొననున్నారు. కాగా, ప్రతిసారీలాగే ఈసారి కూడా దేశంలోని నలుమూలల కూడా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## రాజాపేటలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం



**రాజాపేట, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా పరిషత్ పాఠశాల రాజపేట నందు యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే యోగాసనాలు చేయించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచీకరణ కారణంగా జీవనశైలి మారుతున్న నేపథ్యంలో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు యోగా ఓ అద్భుతమైన సాధనమనీ, ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని ఆనందంగా ఉండాలని అన్నారు. "శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు యోగా ఓ అద్భుతమైన సాధనం"అని తెలిపారు. యోగ ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను కూడా నయం చేసుకొనే అవకాశం ఉంటుందని, అలాగే వ్యాధుల బారిన పడకుండా నిత్యం యోగ సాధన చేయాలని కోరారు. శ్వాస మీద ధ్యాస ఉంచి యోగ సాధన చేస్తే మరింత అద్భుత ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గులాబీ కండువాలు కప్పుకున్న గాండ్లగూడ యువకులు



**యాచారం, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

రంగారెడ్డి జిల్లా,ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, యాచారం మండలం,యాచారం గ్రామ అనుబంధ గ్రామమైన గాండ్లగూడ గ్రామానికి చెందిన 50 మంది వివిధ పార్టీల యువకులు, మహిళలు నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ సమక్షంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే వారిని కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని, ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సర్వతో ముఖాభివృద్ధి చెందే విధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అయన కొనియాడారు. రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి రానున్నది టీఆర్ఎస్ పార్టీయేనని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పశ్చా భాష, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, వార్డు సభ్యులు కృష్ణ, యువ నాయకులు ఖాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సులబ పద్ధతిలో రుణాలు అందించాలి





- పరివర్తన్ ఎరా ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ను ప్రారంభం
- మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ

**సూర్యాపేట టౌన్, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

వినియోగదారులకు అనుగుణంగా సులువైన పద్ధతిలో రుణాలు అందించి వారి మన్ననలను పొందాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని రిలయన్స్ డిజిటల్ ఎదురుగా బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన పరివర్తన్ ఎరా ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ని ప్రారంభించి మాట్లాడారు. కో ఫౌండర్ సిఇవో నవనీత్ సింగ్ వాలియా మాట్లాడుతూ పరివర్తన్ ఏరా ప్రైవేట్ లిమిటెడ్ స్థాపకులు సుధీప్తా భట్టాచార్య అని, మొదటిసారిగా సూర్యాపేట జిల్లాలో కోదాడలో బ్రాంచ్ ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట లో రెండో బ్రాంచ్ ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వరంగల్, ఖమ్మం, కరీంనగర్, మిర్యాలగూడెం, జనగాం, వంటి ప్రాంతాలతో పాటు తెలంగాణలో పది బ్రాంచీలు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో పది బ్రాంచీలు, రాబోయే రెండేళ్లలో దేశవ్యాప్తంగా 95 బ్రాంచీలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సులువైన పద్ధతిలో ఆస్తి పై తనాఖా తో చిరు వ్యాపారులకు రుణాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 32 వ వార్డు కౌన్సిలర్ జహీర్, పరివర్తన్ ఎరా ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ సురేందర్, మహేష్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యవంతమైన సమాజం






- ప్రపంచానికి యోగా విద్య అందించిన ఘనత మన దేశానిదే
- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కోటా చలం

**సూర్యాపేట టౌన్, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

శారీరక శ్రమ ప్రాధాన్యత తగ్గిన తరుణంలో ప్రతి ఒక్కరూ యోగాను రోజువారీ జీవితంలో భాగంగా చేసుకుంటే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం అవుతుందని సూర్యాపేట జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కేంద్ర సమాచార, ప్రసార మంత్రత్వ శాఖ పరిధి లోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా క్షేత్ర ప్రచార అధికారి కోటేశ్వర్ రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కోటా చలం ముఖ్య అతిధిగా, కళాశాల ప్రిన్సిపాల్ సునీలా, యోగా గురువు రాధిక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సమాజం తోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యం అని పేర్కొన్నారు. ఆహారం, పర్యావరణం కలుషితం అవుతున్న తరుణంలో యోగా సాధన చాలా ముఖ్యంగా మారిందని అన్నారు. గిరిజన మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీలా మాట్లాడుతూ ప్రపంచానికి యోగా లాంటి అద్భుత వ్యాయామ విద్య ను ప్రపంచానికి అందించిన ఘనత భారతదేశానికే దక్కుతుందని తెలిపారు. ఈ సందర్భంగా యోగా గురువు రాధిక విద్యార్థులుతో యోగాసనాలు, సూర్య నమస్కారాలు సాధన చేయించారు. విద్యార్థులకు ' యోగా ఫర్ హెల్త్ ' అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో గిరిజన మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అరుణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బి.రమ్య, యోగా టీచర్ రాధిక, అధ్యాపకులు, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలే నా బలం... నా శక్తి

**హైదరాబాద్, జూన్ 21(తీన్మార్ న్యూస్) :**

ప్రజాగాయకుడు గద్దర్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. గద్దర్ ప్రజా పార్టీని స్థాపిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ఢిల్లీ వెళ్లిన ఆయన.. కేంద్ర ఎన్నికల సంఘం అధికారుల్ని కలిశారు. "గద్దర్ ప్రజా పార్టీ" పార్టీ రిజిస్ట్రేషన్ కోసం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులతో మాట్లాడారు. అయితే, కేంద్ర ఎన్నికల సంఘం అధికారులతో సమావేశానికి ముందు ఏపీ, తెలంగాణ భవన్ లోని అంబేద్కర్ విగ్రహానికి గద్దర్ నివాళులర్పించారు. దోపిడోళ్ల పార్టీ పోయేందుకు ప్రజా పార్టీతో ముందుకొస్తున్నానని గద్దర్ ఈ సందర్భంగా స్పష్టంచేశారు. తెలంగాణ సాధించి పదేళ్ల ఉత్సవాలు జరుగుతున్నాయి.. వేల మంది అమరుల కారణంగా తెలంగాణ వచ్చింది. దొరల రాజ్యం వద్దని తెలంగాణ ఉద్యమం వచ్చిందని గద్దర్ పేర్కొన్నారు.తెలంగాణలో ప్రజా పాలన సాగడం లేదని.. కనీసం జీవించే హక్కు కూడా ప్రజలకు లేకుండా పోయిందంటూ గద్దర్ ఆవేదన వ్యక్తంచేశారు. దొరల పాలన పోయి ప్రజాపాలన కోసం ప్రజా పార్టీని స్థాపిస్తున్నామన్నారు. రాజ్యాంగం ప్రకారం పాలన సాగాలి.. జీవించే హక్కు సహా ఐదు అంశాలు ఆధారంగా పార్టీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజా తెలంగాణ కోసం ప్రజల దగ్గరికి వెళుతున్నాను.. ప్రతి గ్రామ గ్రామానికి వెళ్తాను.. పార్టీ నిర్మాణం చేస్తాను.. పార్టీ జెండా, ఎజెండా ప్రజల జెండా ఎజెండానే.. అంటూ గద్దర్ స్పష్టంచేశారు.రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడికి జీవించే హక్కు కీలకం.. ప్రలోభాల నుండి ఓటుని రక్షించడమే నా లక్ష్యమన్నారు.భావసారూప్యత కలిగిన వ్యక్తులతో కలిసి ఒక విధానం, పద్ధతి ప్రకారం ముందుకు వెళతానని.. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా పోటీ చేస్తానని గద్దర్ పేర్కొన్నారు. తన పార్టీ ఎవరితో కలిసి వెళ్లాలి, ఎలా వెళ్లాలి అనేది ప్రజలే నిర్ణయిస్తారన్నారు. బంగారు తెలంగాణ పుచ్చిపోయిన తెలంగాణా లా తయారైందని.. ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక విధానాలు తప్పులు తడకగా ఉన్నాయన్నారు. తన వెనుక కోట్ల మంది ప్రజలు ఉన్నారు.. వాళ్లే నా బలం, నా శక్తి.. అంటూ పేర్కొన్నారు.

## మెట్రోలో రెచ్చిపోయిన లవర్స్

**న్యూఢిల్లీ, జూన్ 21 (తీన్మార్ న్యూస్) :**

దేశంలో మెట్రో ట్రైన్ అనగానే టక్కున మనకు గుర్తుకు వచ్చేది ఢిల్లీ మెట్రోనే.. ఎందుకంటే.. ఈ మధ్య కాలంలో ఢిల్లీ మెట్రో పేరు మారుమోగిపోతుంది. ఎందుకంటే.. ప్రేమికుల అరాచక పనులు, అశ్లీల పనులు ఢిల్లీలో మెట్రోలోనే జరుగుతున్నాయి. ఇప్పుడు మరోసారి ఢిల్లీ మెట్రో వార్తల్లో నిలిచింది. అయితే.. ఈసారి ఓ అశ్లీల ఘటన వెలుగులోకి వచ్చింది. పబ్లిక్ ప్లేస్ లోనే ప్రేమికులు రెచ్చిపోయి మరీ రొమాన్స్ చేశారు.అయితే ప్రయాణికులంతా మెట్రో ట్రైన్‌లో ప్రయాణిస్తుండగా.. ఇంతలో ఓ ప్రేమ జంట వచ్చి సీట్లో కూర్చొని రొమాన్స్ చేయడం స్టార్ట్ చేశారు. దీంతో చుట్టూ జనాలు వాటిని పట్టించుకోకుండా ఉండిపోయారు. తమను అందరూ చూస్తున్నారన్న భయం లేకుండా ముద్దులు పెట్టుకుంటు.. అశ్లీలంగా ప్రవర్తించారు. వీరు 'ఏ' సీన్ దృశ్యాలను ట్రైన్‌లో ట్రావెల్ చేస్తున్న కొందరు తమ ఫోన్‌లలో రికార్డ్ చేసి ఆ వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.కాగా, సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ అవుతుంది. దీంతో ప్రేమికుల తీరుపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ లవర్స్ మితిమీరి ప్రవర్తిస్తున్నారని, ఇలాంటివి మరోసారి పునరావృతం కాకుండా ఉండాలంటే కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తుంది.గతంలో కూడా ఇంతకు మించిన ఘటనలు ఢిల్లీ మెట్రో ట్రైన్‌లో చాలా చోటు చేసుకున్నాయి. బహిరంగంగా హస్తప్రయోగంతో పాటు, లవర్స్ రొమాన్ చేయడం వంటివి వెలుగులోకి వచ్చాయి.ఇలాంటి వాటిపైన తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తి చేస్తూ ఢిల్లీ మెట్రో అధికారులకు అనేక ఫిర్యాదులు చేశారు.

# కొత్తగా 2,043 ఆలయాలకు ధూప దీప నైవేద్య పథకం అమలుకు శ్రీకారం

- అర్చకులకు ధూప దీప నైవేద్య నియామక పత్రాలను అందజేసిన మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, జగదీష్ రెడ్డి
- ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రులు
- యాదాద్రి - భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట వ్రత మండపంలో వేడుకలు













**యాదగిరిగుట్ట, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆలయాల్లో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యాదాద్రి – భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట వ్రత మండపంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకల్లో దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 2,043 దేవాలయాలకు ధూప దీప నైవేద్య పథకం అమలుకు శ్రీకారం చుట్టారు. అర్చకులకు ధూప దీప నైవేద్య నియామక పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాకముందు తెలంగాణ వచ్చిన తర్వాత పరిస్థితులు ఎలా ఉన్నాయో మనమందరం చూస్తున్నాం. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తుంది. ఆధ్యాత్మిక చింతన కలిగిన ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాంత సాంప్రదాయలకు ఆలయాలకు , పండుగలకు, వేడుకలకు అత్యంత ప్రాధన్యత కల్పించడంతో ఆధ్మాత్మిక వైభవం ఉట్టిపడుతుంది. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత మన పండుగలకు, వేడుకలకు ప్రపంచ ఖ్యాతి లభించింది. స్వపరిపాలనలో తెలంగాణ స్వంత ఆస్థిత్వంతో కూడిన ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఉమ్మడి పాలనలో తెలంగాణ ప్రాంతం ఆధ్యాత్మికంగా నిరాధారణకు గురైంది. సమైక్య రాష్ట్రంలో కేవలం 1805 ఆలయాలకు ధూప దీప నైవేద్య పథకం అమలు చేస్తే ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు 6,641 ఆలయాలకు ఈ పథకాన్ని విస్తరించారు. దీంతో అర్చకుల జీవన విధానంలో ఎంతో వృద్ధి కనపడుతుంది. ధూప దీప నైవేద్య పథకం ద్వారా అర్చకుల వేతనాలను రూ.6,000/- నుంచి రూ.10,000/- లకు పెంచుతామని సీయం కేసీఆర్ నిర్ణయించారు. దేశంలోనే అత్యంత పురాతన పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా పేరొందిన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దాదాపు రూ.1,200 కోట్ల వ్యయంతో పునర్నిర్మించడం జరిగింది. దక్షిణ కాశీగా వెలుగొందుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ అభివృద్ధి పనుల కోసం వీటీడీఏ 35 ఎకరాల భూమిని సేకరించింది. ఇప్పటి వరకు వేములవాడ ఆలయ అభివృద్ధి విస్తరణకు రూ. 70 కోట్లు ఖర్చు చేశాం. అంతే కాకుండా వేములవాడ అభివృద్ధికి రూ. 50 కోట్లు, యదాద్రి అభివృద్ధికి రూ. 200 కోట్లను ఈ బడ్జెట్ లో కేటాయించడం జరిగింది. కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి రూ. 500 కోట్లను సీఎం కేసీఆర్ మంజూరు చేశారు. కామన్ గుడ్ ఫండ్, స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా అనేక ఆలయాలను అభివృద్ధి చేసుకుంటున్నాం. అర్చకులకు, ఆలయ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా వేతనాలను చెల్లిస్తున్నాం. భక్తుల వసతుల కల్పన కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నాము. ఆన్ లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చాము. ఇలా ఆధ్యాత్మికంగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాము. అభివృద్ధి సంక్షేమంతో పాటు ఆధ్యాత్మికంగా ఎంతో అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ మూడవ సారి గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ కొంతమంది ఏసీ గదిలో కూర్చుని అభివృద్ధి ఎక్కడ జరిగిందని ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి ఎక్కడ జరిగిందో సంక్షేమ పథకాలు ఎక్కడ అమలవుతున్నాయో అక్కడే దశాబ్ది ఉత్సవాలను ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించుకుంటున్నాం. గత తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధి ప్రతిపక్షాల కళ్ళకు కనపడటం లేదు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో పురోగతి సాధించింది. కరెంటు కష్టాల నుంచి బయటపడ్డాం. మంచినీటి కష్టాలు తీరాయి ఫ్లోరైడ్ రక్కసి సమస్య నుంచి ఉమ్మడి నల్గొండ జిల్లా బయటపడింది. వ్యవసాయ రంగంలో గణనీయ ప్రగతిని సాధించాం. సంక్షేమ పథకాల అమలుతో బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపాం. ఆధ్యాత్మిక భావాలను పెంపొందించడంతో సమాజంలో శాంతి సామరస్యాలు నెలకొంటాయి. ఈ క్రమంలో ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ఆధ్యాత్మిక అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారు, అన్ని మతాలను సమానంగా గౌరవిస్తున్నారు. అంతకుముందు యాదగిరిగుట్ట – రాయగిరి లో రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించనున్న వేద పాఠశాలకు మంత్రులు భూమిపూజ చేశారు. అన్నదాన సత్రాన్ని అనంతరం ప్రెసిడెన్షియల్ సూట్ సమీపంలో నిర్మించిన కళ్యాణ మండపాన్ని ప్రాంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు పైళ్ళ శేఖర్ రెడ్డి, గొంగిడి సునీత రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, కలెక్టర్ పమేలా సత్పతి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## మార్గదర్శిపై మనీలాండరింగ్ కేసులు

విజయవాడ, జూన్ 21(తీన్మార్ న్యూస్):

మార్గదర్శి సంస్థ మనీలాండరింగ్, అక్రమంగా డబ్బు తరలింపు సహా కార్పొరేట్ మోసం, బినామీల పేరుతో ఐటీ ఎగవేతలకు పాల్పడిందని, ఈ విషయాలు తమ విచారణలో వెలుగులోకి వచ్చాయని ఏపీ సీఐడీ వెల్లడించింది. "మార్గదర్శి చిట్ ఫండ్స్?పై మార్చి 10న దర్యాప్తు చేపట్టాం. మార్గదర్శి చిట్ ఫండ్స్?పై ఇప్పటి వరకు 7 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశాం. ఇప్పటి వరకు నలుగురు ఫోర్స్?మెన్స్ ను అరెస్ట్ చేశాం. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ సమాచారంతో ఆడిటింగ్ చేశాం. కేసులో ౦ – 1 గా రామోజీరావు, ౦ – 2గా ఎండీ శైలజా కిరణ్ ఉన్నారు. నాలుగు రాష్ట్రాల్లో 108 మార్గదర్శి బ్రాంచ్?లు నడుస్తున్నాయి. ఏపీలో 37 బ్రాంచ్?లు, 2,351 చిట్ గ్రూప్స్ ఉన్నాయి. రెండు జీవోల ద్వారా రూ.1,035 కోట్లు అటాచ్ చేశాం. అటాచ్ మెంట్?లో ఆస్తులు, మ్యూచువల్ ?ఫండ్స్ కూడా ఉన్నాయి. కంపెనీ మూతపడితే ఖాతాదారులకు చెల్లించాల్సిన బాధ్యత స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్?కు ఉంటుంది. అదిపెద్ద చిట్?ఫండ్స్? స్కాంను నిరోధించే ప్రయత్నం చేస్తున్నాం."1982 చిట్?ఫండ్ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా డిపాజిట్లు సేకరించిన చరిత్ర మార్గదర్శికి ఉంది. మార్గదర్శి చిట్?ఫండ్స్? నిధులను ఇతర కంపెనీలకు మళ్లింపు సహా.. వివిధ మార్గాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. అమల్లో ఉన్న చాలా చట్టాలను ?ఉల్లంఘిస్తూ.. పెద్ద ఎత్తున నగదు రూపంలో డబ్బు తరలిస్తున్నారు. వడ్డీ ఇస్తామనే ఆశ చూపించి.. చందాదారుల డబ్బును మార్గదర్శి తనవద్దే ఉంచుకుంటోంది. చిట్ ఫండ్? చట్టాన్ని ?ఉల్లంఘిస్తూ.. ఖాతాల నిర్వహణ, బ్యాలెన్స్ షీట్ దాఖలు చేయట్లేదు.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ ఫిర్యాదు మేరకు మార్గదర్శి చిట్ ఫండ్స్?పై ఇప్పటి వరకు 7 ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఏపీ సీఐడీ అడిషనల్ డీజీ సంజయ్ చెప్పారు. ఈ ఎఫ్ఐఆర్ లో ౦ – 3, ౦ – 4 గా మార్గదర్శి ఫోర్?మెన్స్ ఉన్నారని చెప్పారు. ౦ – 5గా ప్రిన్సిపల్ ఆడిటర్ కె. శ్రవణ్? కుమార్ నిందితులుగా ఉన్నారు. ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను విచారణ చేసినా, వారు సహకరించడం లేదు. వేల కోట్ల రూపాయల లావాదేవీలు నిర్వహిస్తున్న మార్గదర్శి కంపెనీ లెక్కలు చూస్తే కేసు తీవ్రత అర్థం చేసుకోవచ్చు.విచారణలో మార్గదర్శి మనీలాండరింగ్, అక్రమంగా డబ్బు తరలింపు సహా.. కార్పొరేట్ మోసం, బినామీల పేరుతో ఐటీ ఎగవేత తదితర విషయాలు వెలుగులోకి వచ్చాయి. మార్గదర్శి స్కాంలో విచారణ జరపాల్సిందిగా కేంద్ర విచారణ సంస్థలను కోరాం. మార్గదర్శి నేరం, సహారా, సత్యం కంప్యూటర్స్, శారదా చిట్ ఫండ్ మాదిరిగా ఉంది. మార్గదర్శి భారీ మోసాన్ని అడ్డుకునేందుకు మరింత లోతైన విచారణ అవసరం. ప్రజల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. ప్రజలకు నష్టం జరుగుతుంటే చూస్తూ ఉండొద్దని సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చింది" అని ఏపీ సీఐడీ అడిషనల్ డీజీ సంజయ్ వెల్లడించారు.

## తెలుగు భాష కోసం కొత్త పార్టీ

తిరుపతి, జూన్ 21(తీన్మార్ న్యూస్):

తెలుగు రాష్ట్రాల్లో మరో కొత్త పార్టీ పుట్టుకొచ్చింది. తెలుగు భాష, పరిరక్షణ కోసం జై తెలుగు పేరుతో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు సినీ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు ప్రకటించారు. ఎలాంటి ప్రకటన లేకుండా నూతన పార్టీని ఆవిర్భవించారు. పార్టీ పేరు చూస్తే టీడీపీ మాదిరిగానే ఉందని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. గతంలో నందమూరి తారక రామారావు తెలుగు వాడి ఆత్మగౌరవం నినాదంతో తెలుగు దేశం పార్టీని ఏర్పాటు చేస్తే.. జొన్నవిత్తుల జై తెలుగు పార్టీని ఏర్పాటు చేశారని అంటున్నారు. నాయకులు, ప్రజలను చైతన్య వంతులను చేయడానికి పార్టీ పెట్టినట్లు ఆయన వివరించారు. తెలుగు భాషకు పునర్ వైభవం తీసుకు రావాలన్నదే తన సంకల్పం అని చెప్పారు. తెలుగు భాష, పరిరక్షణ అజెండాతో రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తానని వివరించారు. తెలుగు రాష్ట్రాల్లో ఏపీ బాగా నష్టపోయిందని, తెలుగు భాష, సంస్కృతి పూర్తిగా మరుగున పడిపోయిందన్నారు. వీటి కోసం నాయకులు, ప్రజలు పని చేయాలని జొన్నవిత్తుల సూచించారు. జై తెలుగు పేరుతో ఐదు రంగులు కల్గిన పార్టీ జెండాను కూడా రూపొందించినట్లు వివరించారు. ఈ పార్టీ జెండాలో నీలం, పచ్చ, ఎరుపు, బంగారు వర్ణం, తెలుపు రంగులు ఉన్నట్లు స్పష్టం చేశారు. అలాగే జెండా వెనుక రథం గుర్తు ఉంది. ఈ ఐదు రంగులు ఐదు విషయాలను తెలియజేస్తాయన్నారు.నీలి వర్ణం జలవనరులు, ఆకుపచ్చ రంగు వ్యవసాయ అభివృద్ధి, అరుణ వర్ణం శ్రమ శక్తి, పారిశ్రామిక అభివృద్ధి, బంగారు వర్ణం వ్యవసాయ వైభవం, తెలుపు వర్ణం సమాజంలో శాంతికి చిహ్నమని జొన్నవిత్తుల వెల్లడించారు. వెనుక తెలుగు బాష రథాన్ని ప్రజలు లాగాలనేది తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. అలాగే తెలుగు భాష కోసం ఐదుగురు మహనీయులు కృషి చేశారని.. త్యాగాలు చేశారని గుర్తు చేశారు. గిడుగు రామ్మూర్తి, కందుకూరి విరేశ లింగం పంతులు, పొట్టి శ్రీరాములు, మాజీ ప్రధాని పీవీ నరింసహారావు, ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఫొటోలు తమ జై తెలుగు రాజకీయ జెండాలో, అజెండాలో ఉంటాయని వివరించారు. తెలుగు భాష, సంస్కృతి, దాని వైభవం గురించి ప్రస్తుతం ఎవరికీ సరిగ్గా తెలియట్లేదని.. మర భాషను, సంప్రదాయాన్ని మనమే మర్చిపోతూ చులకన చేసుకుంటున్నామని జొన్నవిత్తుల అభిప్రాయపడ్డారు. తెలంగాణ బాష మొత్తం ఒక్కటే అని... ఏపీలో మాత్రం ప్రాంతాల వారీగా భాష మారిపోతుందన్నారు. ఉత్తరాంధ్ర, గోదావరి, కృష్ణా–గుంటూరు, నెల్లూరు, రాయలసీమ ఐదు రకాల భాషలు రాష్ట్రానికి ఉన్నాయని వివరించారు. తెలుగు భాషకు వైభవాన్ని తీసుకురావాలనేది తమ ముఖ్య సంకల్పం అన్నారు. లక్షల కోట్ల బడ్జెట్, అధికారం ఉన్న ప్రభుత్వాలు తెలుగు భాషకు సమున్నత స్థానం కల్పించాలని జొన్నవిత్తుల చెప్పారు. జై తెలుగు పార్టీ ద్వారా తెలుగు భాషను పరిరక్షిస్తామన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

డోన్, జూన్ 21(తీన్మార్ న్యూస్):

డోన్ పట్టణం, పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు బుధవారం ఉదయం ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ అధ్యక్షత వహించగా అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి రవీంద్ర శర్మ విద్యార్థులకు యోగా ఆసనాలు చేయించడం జరిగింది,ఈ సందర్భంగా రవీంద్ర శర్మ మాట్లాడుతూ యోగా జీవితం లో ఒక భాగం కావాలన్నారు, మన శరీరం ఒత్తిడికి గురి కాకుండా ఉండడం కోసం, మనశ్శాంతి కోసం, శారీరకంగా ఎదుగుదల కోసం, ఆరోగ్యంగా జీవించడానికి యోగాసనాలు ఎంతో ఉపయోగపడతాయని సీనియర్ ఉపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి తెలిపారు,

# ఏపీలో కాపు కాక

విజయవాడ, జూన్ 21(తీన్మార్ న్యూస్):

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కాపు కలకలం ప్రారంభమయింది. ఎన్నాళ్లో వేచిన తర్వాత బయటకొచ్చిన వారాహి.. బాగానే కలకలం సృష్టించింది. పవన్ జనాల్లోకి వస్తే.. ఏం జరుగుద్దో మీరే చూస్తారంటూ ఆ పార్టీ నాయకులు చెప్పిన మాటలు నిజంలా కనిపిస్తున్నాయి. యాత్ర మొదలై 4–5 రోజులు గడిచాయో లేదో అవతలి పక్షం నుంచి ఆరోపణలు.. కవ్వింపులతో ఉరుములు మెరుపులు మొదలయ్యాయి. అయితే ఉరుమే లేని పిడుగులా ఒక ఊహించని రియాక్షన్ వచ్చింది. అదే ముద్రగడ.. కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం పవన్ కల్యాన్ ను ప్రశ్నిస్తూ.. లేఖాస్త్రం వదలడంతో కుల కలకలం మొదలైపోయింది. కులాల రహిత సమాజం.. మతాల ప్రస్తావన లేని రాజకీయం అంటూ పవన్ కల్యాన్ ప్రతీ ప్రచార సభల్లోనూ చెప్తుంటారు లేకానీ.. వాటి ప్రస్తావన లేకుండా ఆయన ప్రచారం జరగదు. పవన్ కల్యాణ్ మాట్లాడటమో .. లేక పవన్ మాట్లాడారు కాబట్టి ఆయన్ను టార్గెట్ చేయడానికి ఆయన సామాజిక వర్గానికే చెందిన మంత్రులు, నాయకులతో వైసీపీ ఆయన్ను తిట్టించడం వల్లనో కానీ.. పవన్ పర్యటనలు.. రాజకీయాలకు కులం అనేది ఒక ముఖ్యమైన అంశంగా మారింపోయింది. మామూలుగానే ఆ స్థాయిలో రియాక్షన్ ఉంటుంది... ఇక ఏకంగా వారాహి వాహనంపై నుంచి పూర్తి స్థాయి ఎన్నికల ప్రచారంలోకి దిగాక.. కులం రాకుండా ఎలా ఉంటుంది.. ? అన్నవరం మొదలుకొని కాకినాడ ఏటిమొగ వరకూ వివిధ సభల్లో పాల్గొన్న పవన్ ఆవేశంగా ప్రసంగించారు. తనను ముఖ్యమంత్రిని చేయాలని అభ్యర్థించారు. అధికారం దక్కని కులాలకు రాజ్యాధికారం కావాలన్నారు. పనిలో పనిగా స్థానిక నేతలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. పవన్ పర్యటనపై రాష్ట్ర స్థాయిలో ఆయనకు వ్యతిరేకంగా కౌంటర్లు ఇచ్చే పేర్ని నాని, అంబటి, మరికొందరు నేతలు వంతుల వారీగా మాట్లాడినప్పటికీ.. కాకినాడ ఎమ్మెల్యే ద్వారం పూడి చంద్రశేఖరరెడ్డిపై పవన్ చేసిన వ్యాఖ్యలు.. దానికి ఆయన స్పందించిన తీరుతో ఫైట్ ముఖాముఖి అయిపోయింది. పవన్ కల్యాణ్ కాకినాడ నుంచి పోటీ చేయబోతున్నారా.. అందుకే ద్వారంపూడిని టార్గెట్ చేశారా అన్న చర్చలు కూడా నడిచాయి. ద్వారంపూడి తనపై పోటీ చేయాలని సవాల్ కూడా చేశారు. ఇదిలా ఉండగానే అనూహ్యంగా కాపు ఉద్యమ నేత ముద్రగడ పవన్ కల్యాన్ ను తప్పు పడుతూ లేఖ విడుదల చేశారు. ఇప్పటి వరకూ ముద్రగడ తానకు ఏ పార్టీతో సంబంధం లేదని.. తాను కాపుల రిజర్వేషన్ కోసమే పోరాటం చేస్తున్నానని చెబుతూ వస్తున్నారు. అయితే కాపుల ఉద్యమానికి మద్దతు ఇచ్చిన ద్వారంపూడిపై ఆరోపణలు సరి కాదని.. ద్వారంపూడి తప్పు చేస్తే రెండు సార్లు ఎలా గెలిచారని ముద్రగడ పవన్ ను నిలదీశారు. ముద్రగడ జోక్యంతో వ్యవహారం కాపుల టర్న్ తీసుకుంది. ముద్రగడ లేఖ వెనుక ఉంది వైసీపీ ఏ అని జనసేన ఆరోపిస్తోంది. వైసీపీ గీతాన్నే ఆయన ఆలపిస్తున్నారని.. వాళ్లకి అవసరం అయినప్పుడు.. వాళ్లు రాసిన లేఖలపై ఈయన సంతకాలు చేసి పంపుతుంటారని జనసేన నేతలు తిరిగి ఆరోపిస్తున్నారు. ముద్రగడ తిరిగి ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలనుకుంటున్నారని.. ఆయనకు ఎంపీ సీటు, ఆయన కుమారుడుకి ఎమ్మెల్యే సీటు ఇచ్చేందుకు వైసీపీ నుంచి హామీ ఉందన్నది వీళ్ల వాదన. ప్రత్యేకంగా ఎవరూ చెప్పకపోయినా.. జనసేన బలం ఎక్కువుగా కాపు సామాజికవర్గంలోనే ఉంది. పవన్ పర్యటన కూడా ఆ సామాజికవర్గం ఎక్కువుగా ఉన్న నియోజకవర్గాల్లో సాగుతోంది. ఇంతకు ముందు మనం ఎవరో ఒకరికి మద్దతు ఇచ్చి బలపడాలి అప్పటి వరకూ ముఖ్యమంత్రి పదవి అడగలేం అని చెప్పిన పవన్ కల్యాణ్ ఈ పర్యటన మొత్తం కూడా పొత్తుల గురించి మాట్లాడకుండా జాగ్రత్త పడ్డారు. పైగా తనను సీఎం చేయాలని అడిగారు. జనసేన ఒంటరిగా వెళ్లాలనుకుంటోందా లేక ఏదైనా వ్యూహంతో ఉందా అని రాజకీయ పరిశీలకులు అనుకుంటున్న వేళ.. ముద్రగడ ఎంటర్ అయ్యి.. కులాన్ని తీసుకొచ్చారు. ఆ వెంటేనే పాతకాలపు కాపు నాయకుడు.. కాపు సంక్షేమ సేన వ్యవస్థాపకుడు హరిరామ జోగయ్య కూడా సీన్ లోకి రావడంతో కాపుకులకలం రేగింది. కాపులు, బీసీలు, మైనార్టీలు పవన్ కల్యాణ్ ను తమ భవిష్యత్ నేతగా చూస్తున్నారని.. వారాహి యాత్రలో ఇచ్చిన స్పష్టతతో ఆయన వెంట నడవడానికి సిద్ధం అవుతున్న దశలో ముద్రగడ ఇలా మాట్లాడటం ఏంటి అన్నారు. ముద్ర గడ పెద్ద మనిషి అనుకున్నా.. కాపు కులాన్ని జగన్ కు తాకట్టు పెట్టేందుకు కూడా సిద్ధమైపోయారా అంటూ నిలదీశారు. చేతి వరకూ వచ్చిన అవకాశాన్ని కాలరాయడానికి ముద్ర గడ ప్రయత్నిస్తున్నట్లుగా ఉందని ఇలాంటి సమయాల్లో నోరు మూసుకుని ఉంటే సంతోషమని లేఖలో వ్యాఖ్యానించారు. మొత్తానికి వారాహి యాత్రకు వైసీపీ నేతల కౌంటర్లతో వచ్చిన బజ్ మాత్రమే కాదు. కాపు టర్న్ తీసుకోవడంతో మరింత బూస్ట్ కూడా వచ్చింది. రాష్ట్రంలో అధికారాన్ని డిసైడ్ చేయగల పరిస్థితిలో కాపుల సంఖ్య ఉంది. అయితే వారు మూడు పార్టీల్లోనూ ఉండటం రాష్ట్ర వ్యాప్తంగా నడిపించే ఒక నాయకుడు లేకపోవడం, రాష్ట్రంలోని రెండు ప్రాంతీయ పార్టీలకు.. మరో రెండు బలమైన సామాజిక వర్గాలకు చెందిన నాయకులు నాయకత్వం వహిస్తుండటంతో మరో కులానికి అవకాశం రావడం లేదు. ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాని పరిస్థితిని సృష్టించగలిగితే.. కర్ణాటకలో కుమారస్వామి తరహాలో ముఖ్యమంత్రి పదవి చేపట్టొచ్చన్నది వారి ఆశ. పూర్తి మెజార్టీ సాధించాల్సిన పనిలేదని తమకు బలంగా ఉన్న కొన్ని ప్రాంతాల్లో మెజార్టీ సీట్లు తెచ్చుకుంటే.. పదవిని డిమాండ్ చేసే పొజిషన్లో ఉంటామన్న ఆలోచనలున్నాయి. అయితే మొన్నటి వరకూ పొత్తులకు సంకేతాలు బలంగా ఇచ్చిన పవన్ కల్యాణ్ ఈ సారి యాత్రలో ఆ సూచనలు ఇవ్వకపోవడం.. తనను ముఖ్మయంత్రిని చేయాలని అడుగుతుండటంతో "ప్రణాళిక" లో ఏమైనా మార్పు వచ్చిందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఒకవేళ పవన్ కల్యాణ్ పూర్తి మెజార్టీ సాధించలేకపోయినా.. రెండు పార్టీలకు అధికారాన్ని దూరం చేయగలిగే స్థాయిలో సీట్లు సాధిస్తే అది వైసీపీ –తెలుగుదేశానికి ఇబ్బందే. పవన్ బయటకు చెప్పకపోయినా .. ఆయన ఓటు బ్యాంక్ కాపులే. ఆ ఓట్లను ఎక్కడ కొల్లగొడతారనే భయంతోనే వైసీపీ ముద్రగడను రంగంలోకి దించిందా అన్న సందేహాలు జనసేన వైపు నుంచి ఉన్నాయి. ఈ మధ్యనే కొంతమంది వైసీపీ నేతలు ముద్రగడను కలిశారు. సో మొత్తం మీద కాపులను సొంతం చేసుకోవడానికి అన్నీ పార్టీలు పోటీపడుతున్నాయి. తమకు సహజంగా ఉన్న అడ్వాంటేజ్ తో రేసులో ముందుండాలని జనసేనాని భావిస్తుండొచ్చు. ఒకవేళ పొత్తు ఉన్నా కూడా బలం చూపిస్తే మరిన్ని సీట్లు డిమాండ్ చేయొచ్చు. సో.. గోదావరి రాజకీయాల నుంచి వేరు చేయలేని కాపు ఫ్యాక్టర్ అనివార్యంగా తెరపైకి వచ్చేసింది. ఇది ఏ టర్న్ తీసుకుంటుందో మరి.

# అవినాష్‌ను చుట్టముట్టేస్తున్న వివేకా కేసు

కడప, జూన్ 21(తీన్మార్ న్యూస్):

ఏపీలో ఎన్నికలకు ఇంకా ఇంకా తొమ్మిది నెలల సమయం ఉంది. ఇప్పటి రాజకీయాలను బట్టి చూస్తే ఇది చాలా తక్కువ సమయం. అందుకే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం రోజు రోజూకీ పెరిగిపోతోంది. ఈ విమర్శల దాడిలో మనకి ఎప్పటికప్పుడూ వినిపించే మాట వివేకా హత్య కేసు. మాజీ సీఎం వైఎస్ఆర్ కు స్వయానా తమ్ముడు, ఇప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డికి చిన్నాన్న అయిన వైఎస్ వివేకానంద రెడ్డి గత టీడీపీ ప్రభుత్వ హయంలో హత్య కాబడిన సంగతి తెలిసిందే. హత్యకు గురైన వివేకా ఇంట్లోనే ఇప్పుడు అధికారం ఉండడం.. హత్య టీడీపీ హయంలో జరగడం.. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ నేతలు.. ఆ హత్యను టీడీపీ కుట్రగా ఫోకస్ చేయడంతో ఇప్పుడు అదే కేసు విచారణకు వచ్చేసరికి ఎవరికి వారికి అస్త్రాలు దొరికినట్లయింది.ఇప్పటికే ఎన్నో మలుపులు, అంతకి మించి కుదుపులు చోటు చేసుకున్న వివేకా హత్యకేసు క్లైమాక్స్ కి చేరింది. క్లైమాక్స్ కి చేరిందనే మాట చాలా కాలంగా వినిపిస్తున్నా.. గడువులు విధించి కేసు దర్యాప్తు పూర్తి చేయాలనీ న్యాయస్థానాలు ఆదేశాలిచ్చినా.. ఈ కేసు ఇంకా ఇంకా సాగుతూనే వచ్చింది. ఇంకా చెప్పాలంటే ఈ కేసు సాగదీత కోసం ఓ వర్గం సర్వశక్తులూ ఒడ్డింది. ఆ విషయాన్ని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు కూడా చూస్తూనే ఉన్నారు. అయితే ఈసారి క్లైమాక్స్ కు చేరింది అంటే చేరింది అంతే. దాని వెనక కారణాలు కూడా లేకపోలేదు. నిన్న మొన్నటి వరకు ఈ కేసు సాగదీతలో కేంద్రం అంతో ఇంతో సాయపడుతోందని ఢిల్లీ నుండి గల్లీ వరకూ కోడై కూసింది. విశ్లేషకుల నుండి అతి సామాన్య ప్రజల వరకూ అందరి నోటా ఈ మాటే వినిపించింది. అయితే, ఇప్పుడు కేంద్రంలో పరిస్థితులు మారాల్సిన సమయం వచ్చేసింది.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి ఇప్పుడు పాత మిత్రుల అవసరం వచ్చింది పడింది. కర్ణాటక ఎన్నికల ఫలితాల పుణ్యమా అని దేశవ్యాప్తంగా బీజేపీ పాత మిత్రుల వైపు చూస్తోంది. తమతో కలిసి వచ్చే స్నేహితులకు చేయి అందించాలని బీజేపీ పెద్దలే రాష్ట్ర నాయకత్వాలకు సూచనలు, సలహాలు ఇచ్చేశారు. ఇప్పటికే జనసేనతో దోస్తీకి ఫిక్సయిపోయిన తెలుగుదేశం తాజాగా చంద్రబాబు అమిత్ షా భేటీ తర్వాత ఆల్ మోస్ట్ ఇక పాత అలియన్స్ కి రాజమార్గం పడ్డట్లేనని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఈక్రమంలో ఇకపై వివేకా కేసులో కేంద్రం నుండి సాయం అంటే ఎడారిలో నీటి ఊటే అవుతుంది. అదే జరిగితే సరిగ్గా ఎన్నికలకు ముందు వైసీపీకి తప్పించుకోలేని జంజాటమే అవుతుంది.సరిగ్గా గత ఎన్నికల సమయంలో వైసీపీకి, జగన్ మోహన్ రెడ్డికి కలిసి వచ్చిన అంశాలలో వివేకా హత్యకేసు ప్రధానమైనది అనే దానిలో ఎలాంటి సందేహం లేదు. రాజకోట లాంటి ఇంట్లో అతి కిరాతకంగా జరిగిన ఈ హత్యను వారికి తగ్గట్లుగా మలుచుకోవడంతో ఆ ఎన్నికలలో వైఎస్ కుటుంబం, వైసీపీ పార్టీ బంపర్ మెజార్టీ సాధించింది. అయితే సరిగ్గా ఇప్పుడు మళ్ళీ ఎన్నికల సమయానికి అదే కేసు వైసీపీ మెడకి చుట్టుకోనుందా అంటే నిస్సందేహంగా ఔనని చెప్పవచ్చు. అప్పుడు వైసీపీకి ఈ కేసు ఏ స్థాయిలో ఎన్నికల సమరంలో సానుభూతిని ఏరులై పారించిందో.. ఇప్పుడు టీడీపీ జగన్ మోహన్ రెడ్డిని నేరస్తుడిగా ముద్ర వేయడంలో అదే స్థాయిలో సర్వశక్తులు ఒడ్డుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే 2014 ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేసేందుకు టీడీపీ రూ.వెయ్యి కోట్ల ప్రచారాన్ని ఏ విధంగా హైలెట్ చేసిందో.. ఈసారి జగన్ నేరస్థుడు అనేలా హైలెట్ చేయడం తథ్యం.నిజానికి ఈ హత్య ఎవరు చేశారు.. ఎవరు చేయించారు అనేది కోర్టులు, శిక్షలకే పరిమితం. కానీ రాజకీయాలలో చేసే ఆరోపణలలో బలం ఎటువైపు ఉంటే అటే ప్రజలు అదే నమ్మే ఛాన్స్ ఉంటుంది. ఆ లెక్కన ఈ కేసులో దాదాపు ఐదేళ్ల విచారణ, అప్పటి నుండి జరిగిన పరిణామాలు అన్నీ కూడా టీడీపీకి అనుకూలంగా, వైసీపీకి వ్యతిరేకంగానే ఉన్నాయి. అందులో ప్రధానంగా సీఎం జగన్ కు మరో చిన్నాన్న కొడుకైన ఎంపీ అవినాష్ ఈ కేసులో కీలక సూత్రధారిగా దర్యాప్తు సంస్థ సీబీఐ ఇప్పటికే తేల్చి చెప్పడం సీఎం జగన్‌ను దెబ్బకొట్టడం ఖాయంగా కనిపిస్తోంది. అంతేకాదు, ఈ కేసులో అవినాష్ తప్పించుకునేందుకు అప్పటి నుండి వేసిన ఎత్తులు కూడా వైసీపీకి తీరని నష్టమే అవుతున్నాయి. ఇంకా చెప్పాలంటే తమ్ముడిని కాపాడేందుకు స్వయంగా సీఎంనే అధికారాన్ని అడ్డం పెట్టుకుని చేయాల్సిందంతా చేస్తున్నారనే ప్రచారం ప్రజలలోకి బలంగా వెళ్లిపోయింది.దీనిని బట్టి చూస్తే రానున్న ఎన్నికలలో వైసీపీకి వ్యతిరేక పవనాలు వీస్తే కనుక అందులో అవినాష్ వాటాయే సింహభాగంగా ఉంటుందని చెప్పుకోవచ్చు. జూన్ నెలాఖరునే ఈ కేసు దర్యాప్తు ముగించాలని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చిన నేపథ్యంలో.. సిబిఐ అనుమానించిందే నిజమైతే.. ఆ తర్వాత ఏం జరిగినా అది జగన్ కు గ్రహపాటే!

# కామినేని ఆస్పత్రి ఛైర్మన్ ఇంట్లో ఈడీ రైడ్స్

హైదరాబాద్, జూన్ 21(తీన్మార్ న్యూస్):

తెలంగాణలో మరోసారి ఎన్‌ఫోర్స్ మెంట్ దాడులు సంచలనం సృష్టించాయి. తాజాగా కామినేని ఆస్పత్రి ఛైర్మన్ సూర్యనారాయణ, ఎండీశరీధర్ నివాసాలపై ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. కేవలం ఇళ్లలోనే కాకుండా కార్యాలయాల్లో కూడా తనిఖీలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. అలాగే మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో కూడా ఈడి అధికారుల సోదాలు చేస్తున్నారు. ఉదయం నుంచి ఈ తనిఖీలు సాగుతున్నాయి. ప్రతి ఫైలును క్షుణ్ణంగా పరిశీలిస్తూ.. మెడికల్ కళాశాలతోపాటు యాజమాన్యం ఆస్తులపై ఆరా తీస్తున్నారు. షామీర్ పేటలోని మెడిసిటీ కళాశాల ఏరియాలో అధికారులు దాడులు చేస్తున్నారు. ఫిల్మ్ నగర్ లోని ప్రతిమా కార్పొరేట్ కార్యాలయంపై ఈడీ అధికారులు సోదాలు చేస్తున్నారు. మొత్తం రెండు టీంలుగా విడిపోయి మరీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 15 చోట్ల ఈడీ సోదాలు కొనసాగుతున్నాయి. బషీర్ బాగ్ లోని ఈడీ ఆఫీసు నుంచి 11 బృందాలుగా ఈడీ అధికారులు బుధవారం ఉదయం బయలుదేరారు. ఈడీ బృందాలతోపాటు సీఆర్పీఎఫ్ బలగాలు కూడా వారి వెంట ఉన్నాయి. భాగ్యనగరంతో పాటు నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్ నగర్, మేడ్చల్ జిల్లాల్లో ఈడీ రైడ్స్ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కార్ఖానా, చౌటుప్పల్, జడ్చర్ల, పీవీ ఎక్స్ ప్రెస్ వే, గచ్చిబౌలి, ఓఆర్ఆర్, శామీర్ పేట వైపు ఈడీ బృందాలు వెళ్లాయి. 10 మెడికల్ కాలేజీలపై దాడులుతెలంగాణ వ్యాప్తంగా ఉన్న పది మెడికల్ కాలేజీలపై ఈడీ ఫోకస్ పెట్టింది. వివిధ ప్రాంతాల్లో ఉన్న కాలేజీల్లో తనిఖీలు చేస్తోంది. కాలేజీలతోపాటు ఆ యజమాన్యాల నివాసలు ఆఫీస్‌లలో సోదాలు చేస్తోంది. ప్రస్తుతం తనిఖీ జరుగుతున్న కాలేజీలు ఎస్వీఎస్ మెడికల్ కాలేజీ, కామినేని మెడికల్ కాలేజీమల్లారెడ్డి మెడికల్ కాలేజీబీసీఏ మెడికల్ కాలేజీ మెడిసిటీ మెడికల్ కాలేజీ ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజీ కామినేని ఆస్పత్రి ఛైర్మన్ సూర్యనారాయణ, ఎండీ శరీధర్ నివాసాలపై ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. కేవలం ఇళ్లలోనే కాకుండా కార్యాలయాల్లో కూడా తనిఖీలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో కూడా ఈడి అధికారుల సోదాలు చేస్తున్నారు. ఉదయం నుంచి ఈ తనిఖీలు సాగుతున్నాయి. ప్రతి ఫైలును క్షుణ్ణంగా పరిశీలిస్తూ.. మెడికల్ కళాశాలతోపాటు యాజమాన్యం ఆస్తులపై ఆరా తీస్తున్నారు. షామీర్ పేటలోని మెడిసిటీ కళాశాల ఏరియాలో అధికారులు దాడులు చేస్తున్నారు. ఫిల్మ్ నగర్ లోని ప్రతిమా కార్పొరేట్ కార్యాలయంపై ఈడీ అధికారులు సోదాలు చేస్తున్నారు. మొత్తం రెండు టీంలుగా విడిపోయి మరీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 15 చోట్ల ఈడీ సోదాలు కొనసాగుతున్నాయి. బషీర్ బాగ్ లోని ఈడీ ఆఫీసు నుంచి 11 బృందాలుగా ఈడీ అధికారులు బుధవారం ఉదయం బయలుదేరారు. ఈడీ బృందాలతోపాటు సీఆర్పీఎఫ్ బలగాలు కూడా వారి వెంట ఉన్నాయి. భాగ్యనగరంతో పాటు నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్ నగర్, మేడ్చల్ జిల్లాల్లో ఈడీ రైడ్స్ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు బ్రేక్

హైదరాబాద్, జూన్ 21(తీన్మార్ న్యూస్):

సీఎల్పీ నేత భట్టి విక్రమార్కుకు మరోసారి వైద్య పరీక్షలు చేశారు వైద్యులు. 97వ రోజు పాదయాత్ర చేస్తున్న సమయంలో వడదెబ్బకు గురై తీవ్ర జ్వరంతో బాధపడుతున్న భట్టి విక్రమార్కకు ఈ రోజు మరోసారి వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. సీఎల్పీ నేత అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో నిన్న సాయంత్రం జరగాల్సిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రను రద్దు చేశారు.. వైద్యుల సూచన వరకు ఈరోజు కూడా జరగాల్సిన పాదయాత్రను రద్దు చేశారు.. కొద్దిసేపటికి కేతపల్లి పాదయాత్ర శిబిరానికి వచ్చిన వైద్య బృందం సీఎల్పీ నేతకు మరోసారి వైద్య పరీక్షలు నిర్వహించారు. భట్టి విక్రమార్క ఆరోగ్యం నిలకడగా ఉందని.. డిహైడ్రేషన్, జ్వరం, నీరసంతో భట్టి విక్రమార్క ఇబ్బంది పడుతున్నట్లు వైద్యులు తెలిపారు. విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు భట్టి పాదయాత్రకు నిన్న, ఈరోజు బ్రేక్ పడింది. అయితే పాదయాత్ర మళ్లీ ఎప్పటి నుంచి మొదలవుతుంది అనేది త్వరలో ప్రకటిస్తామని కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు.సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నల్గొండ జిల్లాలో కొనసాగుతుంది. నకిరేకల్ మండలం కేతపల్లిలో లంచ్ విరామ సమయంలో ఆయన అస్వస్థతకు గురయ్యారు. దీంతో విక్రమార్కకు వైద్య పరీక్షలు నిర్వహించారు. తీవ్ర జ్వరంతో ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. ప్రమాదకరమైన ఎండలో పాదయాత్ర చేయడం వల్ల బాడీ డీహైడ్రేట్ అయి.. షుగర్ లెవల్స్ తగ్గిపోయినట్లు డాక్టర్లు చెప్పారు. ఈ నేపథ్యంలో భట్టి విక్రమార్కకు విశ్రాంతి అవసరమని తెలిపారు. ఆదిలాబాద్ నుంచి ప్రారంభమైన పీపుల్స్ మార్చ్ ఉమ్మడి 7 జిల్లాల్లో కొనసాగనుంది. దాదాపు 1365 కిలో మీటర్ల మేర పాదయాత్ర జరగనుంది.

## గంటన్నరలో విజయవాడ2 వైజాగ్

**విశాఖపట్నం, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య నగరాలైన విశాఖపట్నం, విజయవాడ మధ్య రాకపోకలు ఎక్కువగా ఉంటాయనే సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇరు నగరాల మధ్య వందే భారత్ రైలు నడుస్తుండగా.. మరి కొన్నేళ్లలో బుల్లెట్ రైలు పరుగులు తీసే అవకాశం ఉంది. వచ్చే 5-10 ఏళ్లలో ఈ రూట్లో బుల్లెట్ ట్రైన్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు రైల్వే శాఖ కసరత్తు చేస్తోంది. మన దేశంలో ప్రస్తుతం ముంబై-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైలు నడిచేందుకు వీలుగా హై స్పీడ్ రైల్వే ట్రాక్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. 2026 ఆగస్టులో సూరత్, బిలిమోర మధ్య 63 కిలోమీటర్ల దూరం బుల్లెట్ రైలు ప్రయోగాత్మకంగా నడవనుంది.త్వరలోనే దేశంలోని ఇతర ప్రధాన నగరాల మధ్య కూడా బుల్లెట్ రైలు సేవలను అందుబాటులోకి తేవాలని రైల్వే శాఖ యోచిస్తోంది. ముంబై, అహ్మదాబాద్, న్యూ ఢిల్లీ, చెన్నై, కోల్‌కతా నగరాలకు బుల్లెట్ రైలు కారిడార్లు వచ్చే అవకాశం ఉంది. న్యూ ఢిల్లీ-కోల్‌కతా, న్యూ ఢిల్లీ-ముంబై, ముంబై-చెన్నై, ఢిల్లీ-అమృత్‌సర్ వయా ఛండీగఢ్ మధ్య హై స్పీడ్ రైలు కారిడార్ సాధ్యాసాధ్యాలపై రైల్వే శాఖ ఇప్పటికే అధ్యయనం నిర్వహించింది.ఢిల్లీ-ముంబై, ముంబై-చెన్నై, చెన్నై-కోల్‌కతా, కోల్‌కతా-ఢిల్లీ మధ్య బుల్లెట్ రైల్ కారిడర్లను ఏర్పాటు చేయడం ద్వారా హై స్పీడ్ రైళ్ల డైమండ్ చతుర్భుజి ఏర్పడుతుంది. ఢిల్లీ-చెన్నై, ముంబై-కోల్‌కతా మధ్య కూడా హై స్పీడ్ రైళ్లు నడపాలని రైల్వే శాఖ ప్లాన్ చేస్తోంది. ఈ రెండు మార్గాలు చతుర్భుజానికి కర్ణంలా ఉంటాయి. ఈ మార్గాల్లోనూ హై స్పీడ్ రైల్ నెట్‌వర్క్ సాధ్యాసాధ్యాలపై రైల్వే శాఖ అధ్యయనం చేసింది.ఈ మార్గాల్లో బుల్లెట్ రైలు పరుగులు పెడితే.. హైదరాబాద్ లేదా వరంగల్‌తోపాటు విజయవాడ, విశాఖపట్నం నగరాలకు బుల్లెట్ రైలు సేవలు అందుబాటులోకి వస్తాయి. ఢిల్లీ-చెన్నై మధ్య వెళ్లే బుల్లెట్ రైలు హైదరాబాద్ లేదా వరంగల్ మీదుగా వెళ్లే అవకాశం ఉండగా.. చెన్నై-కోల్‌కతా మీదుగా నడిచే బుల్లెట్ రైలు ద్వారా విజయవాడ-విశాఖపట్నం నగరాల మధ్య బుల్లెట్ రైలు సేవలు అందుబాటులోకి వచ్చే వీలుంది.ప్రస్తుతం ముంబై-అహ్మదాబాద్ నగరాల మధ్య బుల్లెట్ రైలు కారిడార్ నిర్మాణ పనులను నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ చేపడుతోంది. ఈ ప్రాజెక్ట్ వ్యయం రూ.1.25 లక్షల కోట్లు కాగా.. ఎక్కువ మొత్తాన్ని జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ (జికా) రుణంగా అందిస్తోంది. మిగతా ఖర్చును భారత ప్రభుత్వం భరిస్తోంది. అహ్మదాబాద్ మధ్య 508 కిలోమీటర్ల దూరం ఉండగా.. ప్రస్తుతం బస్సు ప్రయాణానికి 9 గంటలు, రైలు ప్రయాణానికి 6 గంటల టైం పడుతోంది. గంటకు 320 కి.మీ. వేగంతో ప్రయాణించే బుల్లెట్ రైలు సేవలు అందబాటులోకి వస్తే రెండు గంటల్లోనే ముంబై నుంచి అహ్మదాబాద్ చేరుకోవచ్చు. ఈ కారిడార్ మహారాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతమైన దాద్రా నగర్ హవేలీ, గుజరాత్ మీదుగా వెళ్లనుంది. ఈ కారిడార్లో 12 స్టేషన్లు ఉంటాయి.ఈ చొప్పున చెన్నై-కోల్‌కతా మధ్య బుల్లెట్ ట్రైన్ సేవలు అందుబాటులోకి వస్తే.. విజయవాడ నుంచి విశాఖపట్నానికి 75 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంటుంది.

## వారాహి యాత్రలోనూ దీక్ష

**రాజమండ్రి, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వారాహి విజయయాత్రలో బిజీగా ఉన్నారు. అయినా సరే ఉపవాస దీక్షకు సిద్ధమయ్యారు. ప్రజా సంక్షేమం కోసం వారాహి అమ్మవారి నవరాత్రులు, అనంతరం చాతుర్మాస దీక్ష ఉండటంతో నేటి నుంచి కార్తీక మాసం వరకు ఉపవాస దీక్ష ఆచరిస్తారు. వారాహి అమ్మవారి నవరాత్రులు ప్రారంభమైన తరుణంలో పవన్ కళ్యాణ్ ఉపవాస దీక్ష ఆచరించనున్నారు. ఉపవాస దీక్షను నవరాత్రులు చివరి మూడు రోజులు ఆచరించాలని తొలుత భావించారు. అయితే మంగళవారం నుంచే దీక్షను ప్రారంభించారు.ఈ దీక్షను నవరాత్రుల అనంతరం కార్తీక మాసాంతం వరకు కొనసాగిస్తారు. వచ్చే నెల గురుపౌర్ణమి నాటి నుంచి చాతుర్మాస దీక్ష కూడా ఎప్పటిలాగే ఆచరించనున్నారు. అందువల్ల ఈ ఉపవాస దీక్షను కార్తీక మాసాంతం వరకు కొనసాగించనున్నారు. దీక్షా కాలంలో పాలు, ఫలాలను మాత్రమే ఆహారంగా తీసుకుంటారు. లోక కల్యాణార్థం ఇటీవల మంగళగిరిలో మహాయాగం నిర్వహించిన నాటి నుంచి ఆయన శాకాహారానికి మాత్రమే పరిమితమయ్యారు. గతంలో కూడా ఆయన ఈ ఉపవాస దీక్ష పాటించిన సంగతి తెలిసిందే.

## కుప్పకూలిన ఫ్లైఓవర్..పలువురికి గాయాలు

**రంగారెడ్డి, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

ఎల్బీనగర్ సాగర్ రింగ్ రోడ్ లో నూతన ఫ్లయిఓవర్ నిర్మాణంలో అపశృతి చోటు చేసుకుంది. నిర్మాణంలో వున్న ఫ్లైఓవర్ కుప్పకూలింది. ఘటనలో పలువురికి గాయాలు అయ్యాయి. వారిని ,ఆస్పత్రికి తరలించారు. ఘటన అర్ధ రాత్రి ప్రమాదం జరగడంతో పెను ప్రమాదం తప్పింది. ఫ్లైఓవర్ కూలిపోయిన ప్రాంతాన్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. తరువాత ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫ్లైఓవర్ కూలిపోయిన ఘటన లో ఉన్నతాధికారులతో దర్యాప్తు చేపిస్తాం. దోషులు ఎవరైనా సరే కఠినంగా శిక్ష పడేలా చేస్తాం. గాయపడిన వారికి ఆసుపత్రిలో మెరుగైన వైద్య మందేలా మాట్లాడుతున్నానని అన్నారు. క్షతగాత్రులు యుపి కి చెందిన రోహిత్ కుమార్(25), పునీత్ కుమార్ (25), శంకర్ లాల్(25), రవికుమార్(26), బీహార్ కు చెందిన జితేందర్ కుమార్(26), హరేరామ్(22), విక్కి కుమార్(23), రంగారెడ్డి జిల్లాకు చెందిన ఇంజనీర్ గోపాల కృష్ణ(29).

## పట్టపగలే దారుణ హత్య

**ఆదోని, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

కర్నూలు జిల్లా ఆదోనిలో పట్టపగలే వ్యక్తి పై దాడి జరిగింది. ఘటనలో ఎమ్మిగనూరు బైపాస్ సమీపంలో దాడికి గురైన మండగిరి పంచాయతీకి చెందిన శంకర్ (40) మృతి చెందాడు. పట్టపగలే ఇనుపరాడ్ తో శంకర్ పై ఒక యువకుడు దాడికి దిగాడు. సోమవారం సాయంత్రం శంకర్ మద్యం తాగి స్నేహితులతో గొడవపడ్డట్టు సమాచారం. గొడవ నేపథ్యంలో శంకర్ పై స్నేహితుడి దాడి జరిపాడు. దాడిలో తీవ్రంగా గాయపడ్డ శంకర్ ను ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. తరువాత పరిస్థితి విషమించడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు. అక్కడ చికిత్స పొందుతూ శంకర్ మృతి చెందాడు.

# తెలంగాణలో గద్దర్ కొత్త పార్టీ..

**హైదరాబాద్, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

ప్రజా యుద్ధ నౌక గద్దర్ త్వరలో కొత్త పార్టీ పెట్టబోతున్నారా?.. పార్టీ ఏర్పాటుకు సంబంధించి.. ఢిల్లీలో బిజీబిజీగా గడుపుతున్నారా?.. ఇవాళ ఎన్నికల కమిషన్‌తో గద్దర్ భేటీ కానున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. రాజకీయాల్లో అదృష్టం పరీక్షించుకోవాలని ప్రజాయుద్ధనౌక గద్దర్ డిసైడ్ అయ్యారు. ఆ పార్టీ.. ఈ పార్టీలో చేరడం కాకుండా.. సొంత పార్టీ పెట్టాలని నిర్ణయించుకున్నారు. కొత్త రాజకీయ పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ఢిల్లీ వెళ్లారు గద్దర్. దానిలో భాగంగా ఇవాళ ఎన్నికల కమిషన్‌తో భేటీ కానున్నారు గద్దర్. గద్దర్ ప్రజా పార్టీ పేరుతో కొత్త పార్టీ పెట్టేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. పాటతోనే ప్రస్థానాన్ని ప్రారంభించి.. పాటతోనే ప్రజా ప్రస్థానాన్ని ముగిస్తానని చెప్పిన గద్దర్.. ఇప్పుడు కొత్త పార్టీకి అంకురార్పణ చేయటం ఆసక్తిగా మారుతోంది. ఇప్పటికే కొత్త పార్టీకి సంబంధించిన విధివిధాలను ఆయన రూపొందించినట్లు టాక్ వినిపిస్తోంది. నిజానికి.. గద్దర్ విప్లవానికి, పోరాటానికి ప్రతీక. అందుకే.. గద్దర్ తన కొత్త పార్టీ జెండాను మూడు రంగులతో రూపొందించినట్లు తెలుస్తోంది. అలాగే.. జెండా మధ్యలో పిడికిలిని పెట్టినట్లు ప్రచారం నడుస్తోంది. జెండాలో ఎరుపు, నీలి, ఆకుపచ్చ రంగులు ఉండబోతున్నాయి. ఇదిలావుంటే.. గద్దర్ తన ప్రయాణాన్ని ఎరుపురంగుతోనే ప్రారంభించారు. గద్దర్ మొదట అంబేద్కరిస్టు.. కాలానుగుణంగా వామపక్ష రాజకీయాలపై ఆకర్షితులయ్యారు. అందుకే? జెండాలో నీలి రంగు తప్పకుండా ఉంటుందని భావిస్తున్నారు.ఇక.. కొద్ది రోజులుగా తెలంగాణ రాజకీయాల్లో గద్దర్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నారు. ఆ మధ్య వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తారని ప్రచారం కూడా జరిగింది. స్వరాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులను వివరిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను బట్టబయలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే గద్దర్.. సీఎం కేసీఆర్‌పై పోటీ చేస్తారనే ప్రచారం కూడా జరిగింది. ఆయన కాంగ్రెస్ చేరి ఆ పార్టీ నుంచే పోటీ చేస్తారని అందరూ అనుకున్నారు. కానీ ఇప్పుడు ఇదిగో ఇప్పుడు కొత్త పార్టీ పెట్టబోతున్నారు. గద్దర్ అసలు పేరు విఠల్ రావు. ఉద్యమానికి ఆకర్షితులై ఆయన పాటలతో ప్రజల్లోకి వెళ్లారు. బహుజనులను జాగృతం చేసేందుకు ప్రయత్నించారు. పాటలతో ఉద్యమాన్ని రగిలించారు. పాటతోనే ప్రస్థానాన్ని ప్రారంభించి.. పాటతోనే ప్రజా ప్రస్థానాన్ని ముగిస్తానని చెప్పిన గద్దర్ ఓట్ల రాజకీయాలపై రావాలని నిర్ణయించుకున్నారు. గద్దర్ చాలా కాలంగా రాజకీయ పార్టీలతో కలుస్తున్నారు. గతంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చినప్పుడు ఆయనతో సమావేశం అయ్యారు. మునుగోడు ఎన్నికలకు ముందు కేఏ పాల్ ను కూడా కలిశారు. ఆయన సమక్షంలోనే .. తన ప్రజాశాంతి పార్టీ తరపున గద్దర్ ను అభ్యర్థిగా ప్రకటించారు పాల్. తర్వాత గద్దర్ సైలెంట్ అయ్యారు. ఇటీవల కేసీఆర్ పై పోటీ చేస్తానని ప్రకటిస్తారు. ఈ క్రమంలో సొంత పార్టీ పెట్టడంతో ఆ ప్రభావం ఎంత ఉంటుందన్నదానిపై విస్తృత చర్చ జరుగుతోంది.

# అమ్మాయి చదవుకుంటే... అన్నీ అవే ఇస్తాయి

**విశాఖపట్నం, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

దేశంలో 'బేటీ బచావో-బేటీ పఢావో' కార్యక్రమాన్ని కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం చాలా కాలంగా ప్రచారం చేస్తోంది. దేశంలో ఆడపిల్లలకు రక్షణ కల్పించడం, వాళ్లు సక్రమంగా చదువు కొనసాగించేలా చూడడం ఈ పథకం ఉద్దేశం. అయితే, మోదీ గవర్నమెంట్ రాకముందే దేశంలో ఇలాంటి పథకం అమల్లో ఉంది. ఆ స్కీమ్ పేరు 'బాలిక సమృద్ధి యోజన'. ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి వాళ్ల చదువు స్కూల్ ఎడ్యుకేషన్ పూర్తయ్యే వరకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తుంది.1997లో, అప్పటి కేంద్ర ప్రభుత్వం 'బాలిక సమృద్ధి యోజన' ప్రారంభించింది. ఈ పథకం ద్వారా... ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి ఆమె 10వ తరగతి చదువు పూర్తయ్యే వరకు, చదువు ఖర్చుల కోసం కేంద్ర ప్రభుత్వం కొంత డబ్బు అందజేస్తుంది. ముందుగా, ఆడపిల్ల పుట్టగానే తల్లికి రూ. 500 ఆర్థిక సాయం అందిస్తారు. ఆ తర్వాత 10వ తరగతి వరకు, ప్రతి దశలో కొంత మొత్తం అందుతూ ఉంటుంది.ఈ స్కీమ్ కోసం అప్లై చేసుకోవడానికి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివశించే పేద కుటుంబాలు మాత్రమే అర్హులు. ఒక కుటుంబంలో ఇద్దరు కుమార్తెలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది.బాలిక సమృద్ధి యోజన కింద మీ కుమార్తె పేరును చేర్చడానికి, మీరు కొన్ని రకాల ప్రూఫ్‌లు సబ్మిట్ చేయాలి. ఆడపిల్ల జనన ధృవీకరణ పత్రం తల్లిదండ్రుల నివాస ధ్రువీకరణ పత్రం , తల్లిదండ్రులు లేదా బంధువు గుర్తింపు రుజువు ఇవ్వాలి. ఐడీ ప్రూఫ్ కోసం రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్‌బుక్ మొదలైనవాటిని ఉపయోగించవచ్చు.బాలిక సమృద్ధి యోజన కోసం ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి, అంగన్‌వాడీ కార్యకర్త వద్ద లేదా, ఆరోగ్య సేవ కేంద్రాలకు వెళ్లి సంబంధిత ఫారం తీసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడానికి, ఫారాన్ని పూరించిన తర్వాత ఆన్‌లైన్ ద్వారా మాత్రమే సబ్మిట్ చేయాలి. ముఖ్యంగా, గ్రామీణ ఉ పట్టణ ప్రాంత లబ్ధిదారులకు ఈ ఫారం భిన్నంగా ఉంటుంది. ఫారాన్ని ఎక్కడ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్నారో, మళ్లీ అదే ప్లాట్‌ఫామ్‌లో సబ్మిట్ చేయాలి. ఫారంలో అడిగిన సమాచారాన్ని మిస్ చేయకుండా నింపాల్సి ఉంటుంది.

బాలికల విద్య సంబంధిత ఖర్చుల కోసం, బాలిక సమృద్ధి యోజన కింద, కేంద్ర ప్రభుత్వం వార్షిక స్కాలర్‌షిప్‌ను అందిస్తుంది.

1 నుంచి 3వ తరగతి వరకు ప్రతి తరగతికి సంవత్సరానికి రూ. 300

4వ తరగతిలో రూ. 500

5వ తరగతిలో రూ. 600

6 నుంచి 7వ తరగతి వరకు రూ. 700

8వ తరగతిలో రూ. 800

9 నుంచి 10వ తరగతి వరకు రూ. 1000 సాయం అందిస్తారు

బాలిక సమృద్ధి యోజనను గ్రామీణ ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ ద్వారా నిర్వహిస్తారు. పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య శాఖ అధికారులు ఈ పథకాన్ని అమలు చేస్తారు,

# ఆర్థిక రాజధానిపై గులాబీ ఫోకస్

**ముంబై, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

కేసీఆర్ దేశ్ కీ నేతా.. కేసీఆర్ దేశ్ కీ నేతా.. ఇటీవల కాలంలో కేసీఆర్ టూర్‌లో ఎక్కడ చూసినా కనిపిస్తున్న ఫ్లెక్సీలు ఇవి. రాష్ట్రానికే పమితమైన పార్టీని దేశవ్యాప్తంగా విస్తరించేందుకు జాతీయ పార్టీగా పేరు మార్చుకొని భారత రాష్ట్ర సమితిగా మారింది.తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు పార్లమెంటు ఎన్నికల కంటే ముందే వస్తాయి. ఇక్కడ అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నాందేడ్ లేదా నాగపూర్ ఎంపీ స్థానాన్ని ఎంపిక చేసుకుంటారని తెలుస్తుంది. కర్ణాటకలో ఎన్నికలు జరిగిన కన్నెత్తి చూడని ఃఖీ.. మహారాష్ట్రలో మాత్రం విపరీతమైన హడావుడి చేయడానికి కారణం ఇదేనని ఇన్‌సైడ్ టాక్. మహారాష్ట్రలో నియోజకవర్గాల వారిగా ఇన్‌చార్జిలు, జిల్లాల అధ్యక్షులను నియమించింది బీఆర్ఎస్. పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్లను కూడా నియమించింది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి పూర్తిస్థాయిగా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలనేది కేసీఆర్ ఆలోచన. తెలుగు వాళ్ళు ఎక్కువగా ఉండే నాందేడ్‌లో.. లేదంటే వ్యవసాయ ఆధారిత ప్రాంతం, విద్యావంతులు ఎక్కువగా ఉండే నాగపూర్‌లో ఎంపీగా సీఎం కేసీఆర్ బరిలో దిగబోతున్నారని సమాచారం. అక్కడ అయితే గెలుపు ఈజీగా ఉంటుందని గులాబీ బాస్ ఆలోచిస్తున్నారనేది సమాచారం అప్పటి నుంచి పలు రాష్ట్రాల్లో పర్యటనలు చేస్తూ.. పలువురు ముఖ్యనేతలను కలుస్తున్నారు సీఎం కేసీఆర్. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లోకి ఒక ప్రాంతీయ పార్టీ విస్తరించడం చాలా కష్టమనేది కొందరు రాజకీయ విశ్లేషకుల వాదన. కానీ కేసీఆర్ వ్యూహాలు చాలా విభిన్నంగా ఉంటాయి. ఉద్యమ సమయంలో కూడా పార్టీని విస్తరించిన విధానం ఇందుకు ఉదాహరణ. తెలంగాణ ఉద్యమం తీవ్రంగా కొనసాగుతున్న సమయంలో పార్టీని విస్తరించేందుకు ఒకసారి కరీంనగర్‌లో పోటీ చేశారు.. మరోసారి ఎవరూ ఊహించని విధంగా మహబూబ్‌నగర్ ఎంపీ స్థానానికి పోటీ చేశారు. ఇక ఎమ్మెల్యేగా కూడా సిద్ధిపేటను వదిలి గజ్వేల్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఇలా ఎప్పటికప్పుడు అనూహ్య నిర్ణయాలు తీసుకోవడం కేసీఆర్ నైజం.ఈసారి కూడా భారత్ రాష్ట్ర సమితిని విస్తరించడంలో.. తెలంగాణ నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కేసీఆర్ పోటీ చేస్తారనే చర్చ పార్టీలో సీరియస్‌గా నడుస్తుంది. పక్క రాష్ట్రంలో పోటీ చేస్తేనే అక్కడ పార్టీకి ఆదరణ దక్కుతుంది. అక్కడి కార్యకర్తల్లో ఉత్సాహం పెరుగుతుందనే అలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే మహారాష్ట్రపై ఫుల్ ఫోకస్ పెట్టారు కేసీఆర్. నాందేడ్, నాగపూర్‌లో పార్టీ కార్యాలయాలు కూడా ప్రారంభించారు. మహారాష్ట్రకు వరుస పర్యటనలు చేస్తూ, బహిరంగ సభలు నిర్వహిస్తూ మహారాష్ట్రలో చురుగ్గా ఉంటున్నారు. మరోవైపు తెలంగాణను ఆనుకుని ఉన్న సరిహద్దు గ్రామాల్లో కొన్ని గ్రామపంచాయతీలు కూడా బీఆర్ఎస్ గెలుచుకుంది. దీంతో నాందేడ్ లేదా నాగపూర్ ఎంపీ స్థానాల నుంచి కేసీఆర్ పోటీ చేస్తారని.. మహారాష్ట్రలో పెద్ద ఎత్తున ప్రచారం కొనసాగుతుంది. పార్టీ అధినేత కేసీఆర్ మదిలో కూడా అదే ఆలోచన ఉన్నట్లుగా తెలుస్తుంది.

# కొమరోలు మండలంలో పాముల హల్ చల్

**ఒంగోలు, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

ప్రకాశం జిల్లా కొమరోలు మండలంలో ఇటీవల కాలంలో నాగు పాములు ఎక్కువగా సంచరిస్తున్నాయి. భూ వేడి తాపానికి తట్టుకోలేక పాములు పొలాలలో ఇండ్ల వద్ద చల్లగా ఉండే ప్రదేశాల కోసం వస్తున్నాయి. అందులో భాగంగా మండల పరిధిలోని హసినాపురం ,తాటి చెర్ల గ్రామాల మధ్య పొలాల వైపు సేద తీరడానికి ఓ నాగుపాము రాగా రెండు కుక్కలు పామును దాదాపు గంట పాటు నిలేశాయి. ఇరువైపులా కుక్కలు పాము మీదకే అరుస్తూ దాడికి ప్రయత్నించగా పాము ఏ మాత్రం చలించకుండా అలాగే ఉండిపోయింది. దాదాపు గంట తర్వాత కుక్కలు వెళ్లిపోవడంతో పాము పొలాల వైపు వెళ్లిపోయిందని స్థానికులు తెలిపారు.ఇది ఇలా ఉండగా అల్లినగరం గ్రామంలో ఇటీవల కాలంలో సమీప ప్రాంతం నుంచి జాతీయ పక్షి నెమలి దాహార్తి తీర్చుకోవడం కోసం గ్రామంలోకి అడుగు పెట్టింది. చెట్ల పైన ,ఇండ్లపైన తిరుగుతూ దాదాపు పది రోజుల పాటు గ్రామస్తులను సందడి చేసింది. ఇటీవల కాలంలో అది ఎక్కడికో వెళ్లిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. మరోవైపు దాహార్తి కోసం కొత్త రకం పిచ్చుకలు ఇళ్ల వద్దకు వచ్చి దాహార్తిని తీర్చుకుంటున్నాయి.

## ఇద్దరు గంజాయి స్మగ్లర్లు అరెస్టు

**తిరుపతి, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

ఇద్దరు అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠా సభ్యులు అరెస్ట్ అయ్యారు. నిందితులనుంచి 10.17 కేజీల గంజాయి, 2 సెల్ ఫోన్లు, 3 వేల నగదు ,6 ఏటీఎం కార్డులను ఏర్పేడు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఏర్పేడు పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి భవ్య కిషోర్ వెల్లడించారు. ఏర్పేడు హెచ్.పీ గ్యాస్ సమీపంలో గంజాయి రవాణా జరుగుతుందని సమాచారంతో పోలీసులు ఆకస్మిక దాడి చేసారు. స్మగ్లింగ్ పాల్పడుతున్న నిందితులు కేరళ రాష్ట్రానికి చెందిన పి. రవిచంద్రన్, నెల్లికల్ మోహనన్ గా గుర్తించారు. ??గంజాయి స్మగ్లింగ్ లో గతంలో ముగ్గురు పట్టుబడగా మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు ఆమె వెల్లడించారు.

# ఛలో గిద్దలూరు

**ఒంగోలు, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

ఏపీలో టీడీపీ-జనసేన పొత్తు ఖాయమని సంకేతాలొస్తున్న వేళ ప్రకాశంజిల్లాలో జనసేన నేతలంతా ఆ సీటుపైనే గురిపెట్టారు. జిల్లాలో మిగిలిన నియోజకవర్గాలకంటే గిద్దలూరే అందరికీ దిబెస్ట్‌గా కనిపిస్తోందట. టీడీపీ పొత్తులో ఆ సీటు తెచ్చుకోగలిగితే గెలుపు నల్లేరుమీద బండి నడకేనన్న భావనతో ఉన్నాయట జనసేన పార్టీ శ్రేణులు. ఎందుకంటే జిల్లాలోనే కాపు ఓటర్లు ఎక్కువగా ఉంది గిద్దలూరులోనే. అంతే కాకుండా 2009లో ప్రజారాజ్యానికి పట్టంకట్టారు ఇక్కడి ఓటర్లు. అందుకే జనసేన టికెట్ రేసులో ఉన్న ముఖ్య నేతలంతా చలో గిద్దలూరు అంటున్నారు. 2009లో ప్రకాశంజిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్క గిద్దలూరులోనే ప్రజారాజ్యం నుంచి అన్నా రాంబాబు గెలిచారు. కాపు ఓటర్లు కలిసిరావటంతో కాంగ్రెస్ అభ్యర్థిపై 7వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచారాయన.ఇప్పుడు గిద్దలూరు సీటుపై జనసేన గురిపెట్టడానికి ఇది కూడా ప్రధాన కారణమంటున్నారు. ఆ సామాజికవర్గంనుంచి సీటు ఆశిస్తున్న నేతలు.. గిద్దలూరు అయితే గన్‌షాట్‌గా గెలవొచ్చనుకుంటున్నారు. చీరాల కాపు సంఘం నేత, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అన్న ఆమంచి స్వాములు గిద్దలూరు సీటుపై కర్చీఫ్ వేశారట. ఇటీవల జనసేనలో చేరేందుకు ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ని కలిసిన ఆమంచి స్వాములు.. పార్టీలో చేరి కార్యకర్తలా పనిచేస్తానని చెప్పారట. తర్వాత పార్టీ వ్యవహారాలు చూసే పెద్దలకు మాత్రం గిద్దలూరు కేటాయిస్తే గెలిచి చూపిస్తానని చెప్పారట. దీంతో ఆమంచి స్వాములుతో పాటు మరికొందరు నేతలు గిద్దలూరులో ఛాన్స్‌కోసం పార్టీ పెద్దలదగ్గర మంతనాలు మొదలుపెట్టారు. పొత్తుకుదిరితే ప్రకాశంజిల్లాలో జనసేన పక్కాగా అడిగే సీటు గిద్దలూరే. అందులో నోడౌట్. అదే సమయంలో గిద్దలూరు సీటు జనసేనకిస్తే ఇప్పటికే ఇక్కడ టీడీపీ అభ్యర్థిగా ప్రచారం చేసుకుంటూ స్పీడ్‌పెంచిన మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పరిస్థితి ఏంటన్నదానిపై ఇప్పుడు చర్చ నడుస్తోంది. 2014లో వైసీపీ ఎమ్మెల్యేగా గెలిచిన ముత్తుముల.. తరువాత టీడీపీలో చేరారు. 2019లో టీడీపీనుంచి పోటీచేసి వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబు చేతిలో 81 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఈ ఓటమితో పట్టుదలగా పనిచేసి పార్టీని బలోపేతం చేసే పన్లో ఉన్నారు ముత్తుముల. సైకిల్ పార్టీ కేడర్‌కూడా ఫుల్ జోష్‌లో ఉందక్కడ. ఇలాంటి పరిస్థితుల్లో గిద్దలూరు సీటుని జనసేనకిస్తే ముత్తుముల పరిస్థితి ఏంటనేది ప్రశ్నగా మారింది. ఎట్టి పరిస్థితుల్లోనూ టీడీపీ గిద్దలూరు సీటు వదులుకునే ప్రసక్తే లేదంటున్నారట ముత్తుముల, ఆయన అనుచరులు.గిద్దలూరు టీడీపీదేనని మాజీ ఎమ్మెల్యే పట్టుదలగా ఉన్నా.. జనసేన నేతలు మాత్రం తమ ప్రయత్నాలు మానడం లేదట. ప్రకాశంజిల్లా నుంచి పార్టీ అధినేతని కలిసిన సమయంలో నేతలు చూచాయగా గిద్దలూరు అయితే గ్యారంటీగా గెలుస్తామని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారట. దీంతో టీడీపీ నేతలు కూడా ముందే అలర్ట్ అవుతున్నారు. గిద్దలూరు సీటును జనసేనకు ఇవ్వొద్దంటూ అధినేతకు ఇప్పటినుంచే సంకేతాలు పంపుతున్నారు. ఇదంతా చూస్తున్నవారు మాత్రం ఆలూ లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అంటే ఇదే అంటున్నారట. మరి పొత్తు ఎత్తుల్లో ఎవరు నెగ్గుకొస్తారో, ఎవరు చిత్తవుతారోగానీ గిద్దలూరు చుట్టూ గట్టి రాజకీయమే నడుస్తోంది.

## పవన్ యాత్రతో...

## లోకేష్ యాత్రపై ప్రభావం

**విజయవాడ, జూన్ 21(తీన్మార్ న్యూస్):**

ఏపీలో ఇప్పుడు ఎక్కడ చూసినా పవన్ కళ్యాణ్ చర్చే నడుస్తోంది. అధికార వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్షాల్ని కూడగడతానని గతంలో పదే పదే ప్రకటించి తీరా వారాహి యాత్ర మొదలుపెట్టగానే రూటుమార్చేసి ఇప్పుడు తానే సీఎం అవుతానంటూ పవన్ చేస్తున్న వ్యాఖ్యలు, వైసీపీ ఎమ్మెల్యేల్ని టార్గెట్ చేస్తున్న తీరు ఆయన పేరు మార్మోగేలా చేస్తోంది. ఇదే క్రమంలో కాపు నేత ముద్రగడ సైతం వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడికి మద్దతుగా రంగంలోకి దిగి పవన్ ను టార్గెట్ చేయడంతో ఈ వ్యవహారం మరింత ఆసక్తికరంగా మారింది. అయితే ఇదే సమయంలో పవన్ కంటే ముందే యువగళం పేరుతో పాదయాత్ర ప్రారంభించిన టీడీపీ యువనేత నారా లోకేష్ తన యాత్ర కొనసాగిస్తున్నా దాని ప్రభావం మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. పాదయాత్రలో లోకేష్ ఏం చేస్తున్నాడో తెలియదు కానీ.. రాష్ట్రంలో రాజకీయాన్ని తనవైపు మళ్లించుకోవడంలో మాత్రం విఫలమైనట్లే కనిపిస్తోంది. పవన్ కంటే ముందే యాత్ర ప్రారంభించినా, పవన్ తరహాలోనే వైసీపీ ఎమ్మెల్యేల్ని ఎక్కడికక్కడ టార్గెట్ చేసుకుంటూనే వస్తున్నా లోకేష్ యాత్రకు మాత్రం ఆశించిన మైలేజ్ రాకపోగా ఇప్పుడు అసలు కొనసాగుతుందా లేదా అన్నట్లుగా తయారైంది. దీనికి భిన్నంగా పవన్ కళ్యాణ్ వారాహియాత్ర తొలి రోజు నుంచే కాకరేపుతున్నారు. ముఖ్యంగా పొత్తులపై గతంలో మాట్లాడిన మాటలకు భిన్నంగా పవన్ స్పందిస్తున్న తీరు, వైసీపీ ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తున్న తీరు అధికార పార్టీకి మంటపుట్టిస్తున్నాయి. దీంతో అధికార వైసీపీ నేతలు సైతం పవన్ ను టార్గెట్ చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. పవన్ టార్గెట్ చేసిన కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి వెంటనే తర్వాత రోజు ప్రెస్ మీట్ పెట్టి ఆయనకు కౌంటర్లు ఇచ్చేందుకు ప్రయత్నించారు. ఆ తర్వాత పవన్ స్పందించకపోవడంతో ఇవాళ కూడా తన విమర్శల దాడి కొనసాగించారు. కానీ లోకేష్ మాత్రం పాదయాత్రలో భిన్నవర్గాలను కలిసి వారికి టీడీపీ ప్రభుత్వం వస్తే ఏం చేస్తామన్న దానిపై హామీలు ఇచ్చుకుంటూ సాగిపోతున్నారు. అన్నింటికంటే మించి రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న పాదయాత్రపై ప్రత్యర్థి పార్టీలు కానీ, ఇతర ప్రాంతాల ప్రజల ఫోకస్ కానీ ఉండేలా చూసుకోవడంలో విఫలమవుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే లోకేష్ పాదయాత్ర పూర్తయినా టీడీపీకి అసలు మైలేజ్ రాకపోగా ఆయనకు కాళ్లు నొప్పులు వచ్చేలా కనిపిస్తున్నాయి.




# యానిమల్ చిత్రంలో రణ్‌బీర్‌కు జోడీగా రష్మిక

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రష్మిక మందన ఈ మధ్య హిందీ లో వరుస ఆకాశాలు అందుకుంటూ స్పీడ్ పెంచుతున్నది. ఇప్పటికే బాలీవుడ్ లో రెండు సినిమాలు కంప్లీట్ చేసిన ఈ బ్యూటీ రణబీర్ కపూర్ కి జోడీ గా యానిమల్ లో ప్రస్తుతం నటిస్తోంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని టి-సిరీస్ నిర్మిస్తోంది. ఇక ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. తాజాగా రష్మిక యానిమల్ షూటింగ్ కి సంబంధించి తన లాస్ట్ డేని కంప్లీట్ చేసింది. ఈ విషయాన్ని ఇన్ స్టాగ్రామ్ లో ఫోటోలు షేర్ చేసుకొని పంచుకుంది. రణబీర్ కపూర్ సందీప్ రెడ్డి వంగా తో పాటు మొత్తం యానిమల్ టీమ్ తో కలిసి దిగిన ఫోటోలని రష్మిక పంచుకున్నారు. ఈ ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి. యానిమల్ షూటింగ్ లో నైట్ షూటింగ్ తో నా లాస్ట్ డే కంప్లీట్ చేసినట్లు రష్మిక మందన అందు లో రాసుకొచ్చింది. తనకి సంబందించిన సీక్వెన్స్ అన్ని పూర్తయినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో 50 రోజుల షూటింగ్ షెడ్యూల్ ని ఫినిష్ చేసుకొని ఆమె యానిమల్ టీమ్ కి సెండాఫ్ చెప్పేసి హైదరాబాద్ తిరిగి వస్తోంది. ప్రస్తుతం సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ చేస్తోన్న పుష్ప 2 మూవీ షూటింగ్ లో ఆమె జాయిన్ కానుంది. ఈ సినిమాకి సంబందించిన బన్నీ రష్మిక మధ్య కీలక ఎపిసోడ్స్ షూటింగ్ చేయడానికి సుకుమార్ ఎ÷-లాన్ చేస్తున్నారు. ఇక యానిమల్ సినిమాకి ప్యాకప్ చెప్పిన సందర్భంగా ఫోటోలు పంచుకోవడం తో ఆసక్తికరంగా ఆమె పోస్ట్ కూడా పెట్టారు. ఇప్పటి వరకు యానిమల్ మూవీ కోసం 50 రోజుల షూటింగ్ చేశాను. ఈ రోజుతో నా పార్ట్ అంతా కంప్లీట్ అయ్యింది. యానిమల్ టీమ్ ని వదిలేస్తూ ఉంటే చాలా లోన్లీగా ఫీల్ అవుతున్నా. ఇన్ని రోజులు చాలా ఇష్టంగా వారి తో కలిసి పని చేశాను. టీమ్ అంతా నన్ను అద్భుతంగా రిసీవ్ చేసుకున్నారు. అందరికి నా గుండెల్లో ప్రత్యేక స్థానం ఉంటుంది. సందీప్ రెడ్డి వంగా గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అతని మేకింగ్ విజన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. చాలా నిబద్ధతతో పని చేస్తారు. నటులకి కావాల్సినంత స్వేచ్ఛ ఇస్తారు. కచ్చితంగా యానిమల్ లో నా పాత్ర మీ అందరికి నచ్చుతుంది అంటూ రష్మిక రాసుకొచ్చారు. ఈ ఫోటోలు పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియా లో వైరల్ అవుతోంది.




# కెప్టెన్ మిల్లర్‌గా ధనుష్

తమిళ హీరోల్లో ధనుష్‌కు కూడా తెలుగులో మంచి పాపులారిటీయే ఉంది. ఆయన సినిమాలో ఓ భారీ రేంజ్‌లో హిట్లు కాకపోయినా.. ఉన్నంతలో కాస్త బెటర్‌గానే పర్‌ఫార్మ్ చేస్తాయి. ఇక కెరీర్ ప్రారంభం నుంచే ఆయన నటించిన సినిమాలు తమిళంతో పాటు తెలుగులోనూ అడపా దడపా రిలీజవుతూ వచ్చాయి. అయితే ఎనిమిదేళ్ల క్రితం వచ్చిన రఘువరన్ బిటెక్‌తో మంచి పాపులారిటీ తెచ్చుకున్నాడు. ఆ తర్వాత ఆయన నటించిన సినిమాలన్ని తమిళంతో పాటు తెలుగులోనూ విడుదలవుతూ వస్తున్నాయి. ఇక ఇటీవలే సార్‌తో వంద కోట్ల మార్క్‌ను అవలీలగా కొట్టేశాడు. ప్రస్తుతం ధనుష్ కేప్టెన్ మిల్లర్ సినిమా చేస్తున్నాడు. అరుణ్ మతేశ్వరణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సందీప్ కిషన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఇక ఈ సినిమా తర్వాత ధనుష్ ఆనంద్ ఎల్‌రాయ్ దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నాడు. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా స్టార్ట్ అయినట్లు సమాచారం. కాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ సినిమా ఏయిర్ ఫోర్స్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కనుందట. దీనికే లవ్ టచప్ ఇచ్చినట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఈ సినిమా కోసం అత్యంత ఖర్చుతో ఏయిర్‌ఫోర్స్ సెట్‌ను రూపొందిస్తున్నారట. ఇక ధనుష్‌కు జోడీగా బాలీవుడ్ తారను ఎంపిక చేసే ప్లాన్‌లో ఉన్నారట. ఈ సినిమా షూటింగ్ వచ్చే ఏడాది ప్రారంభంలో మొదలు కానుందట. గతంలో వీళ్ల కాంబినేషన్లో వచ్చిన అత్రంగీ రే సినిమాకు ప్రేక్షకుల నుంచి సూపర్ రెస్పాన్స్ వచ్చింది.

## విజువల్ వండర్‌గా మిషన్ ఇంపాజిబుల్-7

గాల్లోనే శత్రువు లతో పోరాటాలు.. విమానం పై నుంచి విమానం పైకి జంప్ లు.. కొండ శిఖరం పై నుంచి బైక్ జంప్ లు.. భయానక కార్ ఛేజ్ లు.. పారాచూట్ తో అద్భుత సాహసవిన్యాసాలు.. గగుర్పొడిచే ట్రైన్ ఎపిసోడ్.. ఒకటేమిటి అరివీర సాహస విన్యాసాలతో రక్తి కట్టించడంలో టామ్ క్రూజ్ తర్వాతే. అతడు నటించే ప్రతి సినిమా దేనికదే యాక్షన్ అడ్వెంచర్ కేటగి రీలో క్లాసిక్స్‌గా నిలుస్తున్నాయి. టాప్ గన్ మూవరిక్ తర్వాత అతడు నటించిన ఎంఐ 7 విడుదల కు సిద్ధమవుతోంది. మిషన్ ఇంపాజిబుల్ సిరీస్ అంటేనే గగుర్పొడిచే యాక్షన్ విన్యాసాల తో భయానక పోరాటా లతో సాగే గూఢచారి సిరీస్ గా ప్రజల అభిమానం చూరగొంది. ఇప్పటికే ఈ ఫ్రాంఛైజీ లో తొలి ఆరు సినిమాలు బ్లాక్ బస్టర్లుగా నిలిచాయి. టామ్ క్రూజ్ 60 ఏళ్ల వయసులో గగుర్పొడిచే సాహసాలతో షాక్ లిస్తున్న తీరు నిరంతరం చర్చనీయాంశంగా మారుతోంది. మిషన్: ఇంపాజిబుల్ సిరీస్ ఏడవ భాగం జూలై 12న విడుదల కానున్న సందర్భంగా సరిగ్గా 20 రోజుల ముందే భారతదేశం లో విపరీతమైన క్యూరియాసిటీ నెలకొంది. మోస్ట్ అవైటెడ్ 'మిషన్: ఇంపాజిబుల్ 7' స్టార్-స్టడెడ్ వరల్డ్ ప్రీమియర్ రోమ్‌లో వీక్షించిన వారంతా సమీక్షల్లో చాలా అద్భుతం అంటూ కొనియా డారు. ఊహించిన విధంగానే ప్రీమియర్ ల నుండి సానుకూల స్పందన లభించింది.




# రామాయణాన్ని అపహాస్యం చేసేలా ఆదిపురుష్


- **దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న విమర్శలు**
- **ఐదోరోజుకే ఢమాల్‌మన్న కలెక్షన్లు**

ఆదిపురుష్ చిత్రీకరణ, సంభాషణలపై దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. సాంప్రదాయవాదుల పండిత పామరులు సామాన్య ప్రజలు కూడా ఈ సినిమాని విమర్శిస్తున్నారు. తాము ఊహించినది వేరు. పెద్ద తెరపై కనిపించింది వేరు! దీనిని చాలామంది డైజెస్ట్ చేసుకోలేక విమర్శలు ఎక్కుపెడుతున్నారు. ముఖ్యంగా దర్శకుడు ఓంరౌత్ కి పీడకలల్ని మిగిల్చేలా అతడిని వెంబడిస్తూ మీమ్ లతో చెలరేగుతున్నారు. రామాయణం టీవీ షో నటులు అరుణ్ గోవిల్- సునీల్ లహ్రీ- దీపికా చిక్లియా నుండి మహాభారతం ముఖేష్ ఖన్నా వరకు అందరూ ఆదిపురుష్ చిత్రాన్ని విమర్శించారు. ఇదిలావుండగా ఆల్ ఇండియన్ సినీ వర్కర్స్ అసోసియేషన్ అనే వాణిజ్య సంస్థ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాస్తూ ఆదిపురుష్ ని నిషేధించాలని డిమాండ్ చేసింది. ఈ చిత్రాన్ని శ్రీరాముడు రామాయణంపై మా విశ్వాసానికి పూర్తి వినాశనం.. అని అసోసియేషన్ పేర్కొంది. ప్రభు శ్రీ రామ్ భారతదేశంలోని ప్రతి ఒక్కరికి దేవుడు. ఏ మత విశ్వాసం నుండి వచ్చినా ఈ చిత్రం లార్డ్ రామ్ - రావణుని కథను తెరపైకి తెచ్చింది. ఇది వీడియో గేమ్ పాత్రలా కనిపిస్తుంది. దేశంలోని ప్రతి భారతీయుడిని బాధించే డైలాగులు రాసారు అంటూ సదరు అసోసియేషన్ మండిపడింది. అయితే ప్రజలకు నచ్చనిదేదో జరుగుతోంది. ఇలాంటి తప్పిదమేదో జరుగుతోందని ప్రభాస్ చాలా ముందే ఊహించి తాను సరికాదని ఓంరౌత్ ని వారించాడా? అంటే అవుననే ఈ త్రోబ్యాక్ వీడియో చెబుతోంది. ఇతర సినిమాల విషయంలో తప్పు జరగడం వేరు. రామాయణం కథతో తీస్తున్న ఈ సినిమా విషయంలో తప్పు జరగడం వేరు. ఇది సరికాదని ఓంరౌత్ ని ప్రభాస్ వారించినట్టు ఈ వీడియోలో వెల్లడైంది. నాలుగు రోజుల షూటింగ్ అనంతరం తాను జరుగుతున్న తప్పును గ్రహించానని కూడా ప్రభాస్ అనడం స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఎన్ని విమర్శలు ఎదురైనా ఆదిపురుష్ ఇప్పటికే 370కోట్లు వసూలు చేసింది. కానీ సోమ-మంగళవారాలు కలెక్షన్లు దారుణంగా పడిపోయాయి. ఉత్తరాదిన పూర్తి డివైడ్ టాక్ పెద్ద దెబ్బ కొట్టింది. ఆదిపురుష్ బాక్సాఫీస్ డే 5 వసూళ్లు రూ.10.8 కోట్లు. భారతదేశంలోని అన్ని భాషల్లో కలెక్షన్లు దాదాపు రూ.10 కోట్ల నికర స్థాయికి తగ్గడంతో మంగళవారం డౌన్ ఫాలో కొనసాగింది. సినిమాకు వ్యతిరేకంగా వచ్చిన నెగిటివ్ మౌత్ టాక్ కారణంగానే జనం తక్కువ సంఖ్యలో థియేటర్లకు వచ్చినట్లు తెలుస్తోంది. ఆదిపురుష్ సంభాషణలపై విమర్శలు కూడా నెగెటివ్ ఫలితానికి కారణమైంది. ఆరంభ రోజు 100కోట్లు వసూలు చేసన ఆదిపురుష్ కేవలం ఐదోరోజుకే 10 కోట్ల రేంజుకు డౌన్ ఫాల్ అవ్వడం ఊహించనిది. ఇది కేవలం నెగెటివ్ మౌత్ టాక్ విసిరిన పంచ్ అని విశ్లేషించాలి.ఒక నివేదిక ప్రకారం.. ఈ చిత్రం మంగళవారం భారతదేశంలోని అన్ని భాషలలో కేవలం రూ.10.80 కోట్లను మాత్రమే వసూలు చేసింది. దేశీయ బాక్సాఫీస్ వద్ద వారాంతంలో రూ.220 కోట్ల తర్వాత ఈ చిత్రం సోమవారం కేవలం రూ.20 కోట్లు మాత్రమే వసూలు చేసింది. సోమవారం వరకు ÷-సిరీస్ ప్రకారం.... ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.375 కోట్ల గ్రాస్ వసూలు చేసింది.

# ఓటిటిలో ఇక సందడే సందడి

**విడుదలవుతున్న పలు కొత్త సినిమాలు**

ప్రతివారం థియేటర్స్‌లో సినిమాలు రిలీజ్ అవుతూ ఉంటాయి. డేట్స్ బట్టి టైమ్ బట్టి ఒక్కోసారి పెద్ద సినిమాలు వస్తూ ఉంటాయి. ఒక్కోసారి చిన్న చిత్రాలు రిలీజ్ అవుతాయి. జూన్ 16న ఆదిపురుష్ సినిమా రిలీజ్ అయ్యి ఆవరేజ్ టాక్ తెచ్చుకున్న సంగతి తెలిసిందే. ఇక రానున్న శుక్రవారం కావాల్సినంత సందడి థియేటర్స్ లో కనిపించబోతోంది. అలాగే ఒటీటీ లో కూడా ఇంటరెస్టింగ్ సినిమాలు వెబ్ సిరీస్ లు ఈ వారం ప్రేక్షకుల ని అలరించడానికి రెడీ అవుతున్నాయి. వాటిని ఓ సారి చూసుకుంటే శివ కందుకూరి హీరో గా తెరకెక్కిన మను చరిత్ర,వాసంతి రవి విమలా రామన్ నటిస్తోన్న హర్రర్ థ్రిల్లర్ అస్విన్స్,అవికా గోర్ నటించిన హిందీ మూవీ 1920: హారర్స్ ఆఫ్ ది హార్ట్,ఫహద్ ఫాసిల్ హీరోగా నటిస్తోన్న పవన్ ఒడయార్ దర్శకత్వంలో తెరకెక్కిన ధూమం,తమిళ్ మూవీ రెజీనా సినిమాలు జూన్ 23న రిలీజ్ కాబోతున్నాయి. వీటిలో ధూమం సినిమా పై హెవీ ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి. ఇక ఒటీటీ ఎంట్టంల్గ÷న్మెంట్ లోకి వెళ్తే సినిమాలు వెబ్ సిరీస్ లు చాలానే ఉన్నాయి. అమెజాన్ ప్రైమ్ లో నరేష్ పవిత్రా లోకేష్ మళ్ళీ పెళ్లి మూవీ జూన్ 23 నుంచి స్ట్రీమింగ్ కాబోతోంది. నవాజుద్దీన్ సిద్దీఖ్ నటిస్తోన్న టికు వెడ్స్ షేరు అనే హిందీ మూవీ జూన్ 23 నుంచి టెలికాస్ట్ కాబోతోంది. ఆహాలో నరేష్ పవిత్ర లోకేష్ మళ్ళీ పెళ్లి జూన్ 23 నుంచి ప్రసారం కాబోతోంది. రాహుల్ రామకృష్ణ నవ్య స్వామి జోడీ గా నటిస్తోన్న ఇంటింటి రామాయణం జూన్ 23న రిలీజ్ అవుతోంది.డిస్నీ ప్లస్ హాట్స్టార్ మలయాళీ వెబ్ సిరీస్ కేరళ క్రైమ్ ÷ల్స్ జూన్ 23 నుంచి స్ట్రీమింగ్ కానుంది.జీ5లో సల్మాన్ ఖాన్ కిసీ కా భాయ్ కిసీ కి జాన్ మూవీ జూన్ 23 నుంచి ప్రసారం అవ్వనుంది.ఇలా శుక్రవారం ఫుల్ ఎంట్టంల్గ÷న్మెంట్ అటు థియేటర్స్ లో ఇటు ఒటీటీ లో ప్రేక్షకుల ని అలకరించడానికి సిద్ధం అవుతోంది.




PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM